**విలేకరులు కావలెను**

మనవార్త దినపత్రిక లో పనిచేయుటకు విలేకరులు కావలెను

తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను

Cell: 9247819181
8309605189

RNI:TGTEL/25/A1882

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA

EPAPER.MANAVAARTHA.NET

MANA VAARTHA

Karimnagar,Telangana | సంపుటి:1, సంచిక:45 | volume: 1 , Issue:45 | గురువారం 11 సెప్టెంబర్ 2025 పేజీలు : 8 వెల : 3.00

# అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు



ప్రతి పేద ఇంటికి ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని విడతలవారీగా అర్హులందరికీ ఇండ్లు ఇస్తామని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హామీనిచ్చారు. బుధవారం వరంగల్ పర్యటనలో ఉన్న మంత్రి సురేఖ వరంగల్ ఈస్ట్ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారుడికి ఐదు లక్షలు రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు. గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపడుతుందన్నారు. ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని మంత్రి సురేఖ తెలిపారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అత్యంత నిరుపేద అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ప్రభుత్వం పారదర్శకంగా పోర్టల్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మంజూరి పత్రాలు స్వీకరించిన లబ్ధిదారులు త్వరగా ఇళ్ళను నిర్మించుకోవాలని కోరారు. తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రూ. 500లకే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్, 200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పేదల సమస్యలు మానవత దృక్పథంతో అధికారులు పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలన్నారు. నిరుపేదలు గుడిసెలలో, అద్దెకు ఉంటూ సుదీర్ఘ కాలంగా ఇండ్ల నిర్మాణాలకు వేచి చూస్తున్నారన్నారు. అటువంటి పేద వారి కలలను రాష్ట్ర ప్రభుత్వం నిజం చేస్తున్నదని అన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమం నిరంతరమని, ఇల్లు రాని నిరుపేదలు నిరుత్సాహపడవలసిన అవసరం లేదని, అర్హులైన ప్రతినిరుపేదకు తప్పనిసరిగా ఇల్లు మంజూరు చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో అభివృద్ధి, సంక్షేమం జోడొద్దుల్లా ముందుకు తీసుకెళుతున్నారని మంత్రి సురేఖ తెలిపారు.

# తగ్గనున్న సిమెంట్, స్టీల్ ధరలు



ఇందిరమ్మ ఇళ్లను లబ్ధిదారులు ఒకే విస్తీర్ణంలో నిర్మిస్తున్నారు. ఒక్కో ఇంటికి 180 బస్తాల వరకు సిమెంట్, 1500 కిలోల స్టీలు అవసరమని అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం సిమెంట్ బస్తా ధర మార్కెట్?లో రూ. 350 వరకు ఉంది. స్టీలు టన్నుకు రూ. 5500 నుంచి 5700 వరకు అమ్ముతున్నారు. ఈ సామగ్రిని 28 శాతం జీఎస్టీతో(గూడ్స్? అండ్ సర్వీస్ ట్యాక్స్) ఈ నెల 21 వరకు విక్రయించనున్నారు. ఆ తర్వాత నుంచి పది శాతం జీఎస్టీ తగ్గుతుంది. దీంతో సిమెంట్?పై రూ. 35 వరకు(బస్తాపై), స్టీలుకు టన్నుకు రూ. 550ల వరకు ఆదా అవుతుంది. ఈ విధంగా ఇంటి నిర్మాణం పూర్తయ్యేవరకు రూ. 7 వేల వరకు లబ్ధిదారుడుకు మిగులుతుంది. ఇదిలా ఉండగా ఇప్పటికీ ఇంటి నిర్మాణాలు ప్రారంభించని వారు వేగంగా పనులు మొదలుపెట్టాల్సి ఉంది. ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా ఇసుకను ఇస్తున్నప్పటికీ లభించక లబ్ధిదారులు ఇబ్బంది ఎదుర్కొంటున్నారు. స్థానికంగా వాగుల్లో ఉన్నటువంటి ఇసుకను ఇప్పటికే కొందరు ఊడ్చేశారు. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు చెక్‌డ్యాంలు, వాగుల్లోకి ఇసుక మళ్లీ వచ్చింది. ఆయా వనరుల్లో నీరు ఉండడం వల్ల ఇసుకను తీసుకోవడానికి అవకాశం లేదు. మరో 20 రోజుల తర్వాత మాత్రమే తీసుకోవడానికి వీలుంటుంది. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముందునుంచే జాగ్రత్త పడాలి. లేదంటే మళ్లీ వాగుల్లోని ఇసుక దళారుల పాలయ్యే అవకాశం ఉంది. కేంద్రం జీఎస్టీ(వస్తుసేవల పన్ను)ని ఇటీవల సవరించింది. సిమెంట్, స్టీలుపై ఉన్నటువంటి 28 శాతం జీఎస్టీని 18 శాతానికి కుదించింది. ఈ సామగ్రిని ఉపయోగించి ఇందిరమ్మ ఇళ్లను నిర్మాణం చేపడుతున్నారు. జీఎస్టీ తగ్గింపు వల్ల ఒక్కో ఇంటిపై కనీసం రూ. 10-15 వేలు ఆదా కానున్నాయి. కామారెడ్డి జిల్లాకు సంబంధించి ఈ ఏడాది 12,090 ఇందిరమ్మ ఇళ్లు నిర్మించాలని అధికారులు లక్ష్యంగా పెట్టుకున్నారు. అందులో 11,883 ఇళ్లను మంజూరు చేయగా.. సుమారు 6 వేల ఇళ్లకు ముగ్గు పోసి పనులను ప్రారంభించారు. మిగతా వారు వివిధ రకాల కారణాల వల్ల ప్రారంభించలేదు. అందులో సిమెంట్, స్టీలు ధరల ప్రభావం కూడా ఉంది. గత నెలలో కురిసిన భారీ వర్షాలకు కారణంగా కామారెడ్డి జిల్లావ్యాప్తంగా 1500 ఇళ్లు పాక్షికంగా కూలిపోయాయి. రాష్ట్ర ప్రభుత్వం వారికి కొంత పరిహారాన్ని ప్రకటించింది. ఇటీవల జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. ఇళ్లు ధ్వంసమైన వారిలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేయాలని జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్‌ను ఆదేశించారు.

## భారత్ మాకు మిత్ర దేశమన్న ట్రంప్..



రష్యా, చైనా, భారత్‌లపై ప్రతీకార సుంకాలతో రెచ్చిపోతున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కాస్త వెనక్కి తగ్గాడు. ఈ నేపథ్యంలోనే ఆయన తాజాగా తన సోషల్ మీడియా 'ట్రూత్' వేదికగా సంచలన వ్యాఖ్యలు చేశారు. అమెరికా, భారత్ మధ్య వాణిజ్య అడ్డంకులను పరిష్కరించడానికి తన స్పెషల్ టీమ్ ఇండియాతో చర్చలు కొనసాగిస్తోందని తెలిపారు. ద్వైపాక్షిక, వాణిజ్య సంబంధాలపై తన మిత్రుడైన భారత ప్రధాని నరేంద్ర మోదీతో మాట్లాడేందుకు ఆసక్తిగా ఎదురుచూస్తున్నట్లు పేర్కొన్నారు. భవిష్యత్తు చర్చలు రెండు గొప్పదేశాలకు మంచి ఫలితాలు ఇస్తాయని ఆశిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అయితే, ట్రంప్ చేసిన వ్యాఖ్యలపై తాజాగా ప్రధాన నరేంద్ర మోడీ రియాక్ట్ అయ్యారు. భారత్, అమెరికా క్లోజ్ ఫ్రెండ్స్ అని చెప్పుకొచ్చారు. రెండు దేశాల మధ్య ఏర్పడిన వాణిజ్య అడ్డంకులు త్వరలోనే తొలగిపోతాయని.. ఇరు దేశాల సంబంధాలు మరింత బలపడతాయని ఆశిస్తున్నానని కామెంట్ చేశారు. సమస్యను త్వరగా పరిష్కరించేందుకు అమెరికా, భారత్‌లోని ప్రతినిధులు కృషి చేస్తున్నారని తెలిపారు. ఇక తాను కూడా కూడా ప్రెసిడెంట్ డొనాల్డ్ ట్రంప్‌తో మాట్లాడటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నాని ప్రధాని మోడీ అన్నారు.

# ఆ భూములు

## రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వండి



**- రాజ్‌నాథ్ సింగ్‌కు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తి...**

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న గాంధీ సరోవర్ ప్రాజెక్టుకు రక్షణ శాఖ భూములు బదలాయించాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి విజ్ఞప్తి చేశారు. ఢిల్లీ పర్యటనలో ఉన్న ముఖ్యమంత్రి కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో వారి నివాసంలో సమావేశమయ్యారు. మూసీ, ఈసా నదుల సంగమ స్థలిలో గాంధీ సరోవర్ ప్రాజెక్టు చేపట్టనున్న ప్రణాళికపై ఈ సందర్భంగా కేంద్ర మంత్రికి సమగ్రంగా వివరించారు. ఈ రెండు నదుల సంగమ స్థలంలో గాంధీ సర్కిల్ ఆఫ్ యూనిటీ నిర్మాణం చేపడతామని, ఇందుకు అక్కడ ఉన్న 98.20 ఎకరాల రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని కోరారు. జాతీయ సమైక్యత, గాంధేయ విలువలకు సంకేతంగా ప్రతిష్టాత్మకంగా గాంధీ సరోవర్ ప్రాజెక్టు నిర్మాణం చేపట్టనున్నట్లు తెలిపారు. గాంధీ సరోవర్ ప్రాజెక్టులో గాంధీ సిద్ధాంతాలను ప్రచారం చేసే నాలెడ్జ్ హబ్, ధ్యాన గ్రామం, చేనేత ప్రచార కేంద్రం, ప్రజా వినోద స్థలాలు, ల్యాండ్ స్కేప్, ఘాట్లు, శాంతి విగ్రహం మ్యూజియం నిర్మిస్తామని వివరించారు. రాజ్‌నాథ్ గారితో జరిగిన సమావేశంలో ముఖ్యమంత్రితో పాటు ఎంపీలు పోరిక బలరాం నాయక్, చామల కిరణ్ కుమార్ రెడ్డి, కడియం కావ్య, మూసీ రివర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ మేనేజింగ్ డైరెక్టర్ ఇవి నరసింహారెడ్డి, కేంద్ర ప్రాజెక్టులు, పథకాల సమన్వయకర్త డాక్టర్ గౌరవ్ ఉప్పల్ పాల్గొన్నారు.

# నేపాల్‌లో భద్రతను

## ఆధీనంలోకి తీసుకున్న ఆర్మీ సైన్యం




నేపాల్ లో హింస చెలరేగిన క్రమంలో కీలక పరిణామం చోటు చేసుకుంది. నేపాల్‌లో పూర్తి తమ ఆధినంలోకి తీసుకున్నట్లు మంగళవారం రాత్రి సైన్యం ప్రకటించింది. ఈ కరమంలో నేపాల్‌లో క్రమంగా సాధారణ పరిస్థితులు తిరిగి వస్తున్నాయి. పూర్తిగా సైన్యం రంగంలోకి దిగడంతో బుధవారం తెల్లవారుజాము నుండి ఖాట్మండు, ఇతర నగరాల్లో సైనిక దళాలు మోహరించాయి. నిర్బంధ ఆదేశాలను అమలు చేయడం , ప్రశాంతతను పునరుద్ధరించడం జరిగుతుందని ఆర్మీ అధికారి ప్రకటించారు. ఈ క్రమంలో ఒక ప్రకటనలో.. "క్లిష్ట పరిస్థితిని ఆసరాగా తీసుకుని "సాధారణ పౌరులకు, ప్రజా ఆస్తులకు తీవ్ర నష్టం" కలిగిస్తున్న కొన్ని సమూహాల చర్యలపై సైన్యం ఆందోళన వ్యక్తం చేసింది. "ప్రస్తుత క్లిష్ట పరిస్థితిలో దేశంలో శాంతి భద్రతలను కాపాడుకోవడానికి తమ బాధ్యతను నిర్వర్తించడంలో నిరంతరం మద్దతు ఇచ్చినందుకు పౌరులందరికీ మేము మా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాము. నిరసనల సమయంలో ప్రాణనష్టం, ఆస్తి నష్టం పట్ల తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ, నేర కార్యకలాపాలను నియంత్రించే ప్రయత్నాలలో అందరూ సహకరించాలని అభ్యర్థించారు. వివిధ చట్ట విరుద్ధమైన వ్యక్తులు మరియు సమూహాలు ఇప్పటికీ చొరబడి ఉద్యమం పేరుతో విధ్వంసం మరియు దహనం, దోపిడీ, వ్యక్తులపై హింసాత్మక దాడులు, అత్యాచార యత్నాలకు పాల్పడుతున్నందున, దేశంలోని మొత్తం శాంతి భద్రతా పరిస్థితిని దృష్టిలో ఉంచుకుని, ప్రస్తుతం విధించిన కర్ఫ్యూ దేశవ్యాప్తంగా 1700 గంటలు కొనసాగుతుందని ప్రకటించారు. ఏది ఏమైనప్పటికి అంతులేని అవినీతి ఆరోపణలు వచ్చిన క్రమంలో నేపాల్ ప్రభుత్వం సోషల్ మీడియా పై బ్యాన్ విధించడంతో ఆగ్రహించిన యువత పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఈ నిరసనలు చేశారు. దీంతో తలొగ్గిన ప్రధాని, అధ్యక్షుడు, మంత్రులు రాజీనామా చేసి.. నేపాల్ వదిలి వెళ్లిపోయారు.

## నేపాల్‌లో చిక్కుకున్న తెలంగాణ వాసుల కోసం ఢిల్లీలో సహాయక కేంద్రం



నేపాల్‌లో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో పలువురు తెలంగాణవాసులు అక్కడ చిక్కుకుపోవడంతో, వారికి సహాయం అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఢిల్లీలోని తెలంగాణ భవన్‌లో సహాయ కేంద్రాన్ని ఏర్పాటు చేసింది. ఈ సహాయ కేంద్రం బాధ్యతలను ముగ్గురు అధికారుల బృందానికి అప్పగించింది.ప్రస్తుతం అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం నేపాల్‌లో తెలంగాణ పౌరులెవరికీ ఎలాంటి ఇబ్బందులు లేవని ప్రభుత్వం తెలిపింది. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ, ఖాట్మాండ్‌లోని భారత రాయబార కార్యాలయంతో రాష్ట్ర ప్రభుత్వం నిరంతరం సమన్వయం చేసుకుంటూ ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటోంది. నేపాల్‌లో చిక్కుకుపోయిన తెలంగాణ పౌరులు, వారి కుటుంబ సభ్యులు అధికారిక సమాచారాన్ని మాత్రమే విశ్వసించాలని, తప్పుడు ప్రచారాలను నమ్మవద్దని ప్రభుత్వం స్పష్టం చేసింది. నేపాల్‌లో ఎవరైనా తెలంగాణ వాసులు చిక్కుకుంటే వారి కుటుంబ సభ్యులు ఢిల్లీలోని తెలంగాణ భవన్ అధికారులను ఈ కింది నెంబర్ల ద్వారా సంప్రదించవచ్చు. వందన, రెసిడెంట్ కమిషనర్, ప్రైవేట్ సెక్రటరీ అండ్ లైజన్ హెడ్ o91 9871999044, రక్షిత్ నాయక్, లైజన్ ఆఫీసర్ o91 9643723157, హెచ్ చక్రవర్తి, ప్రజా సంబంధాల అధికారి o91 9949351270.

## ఈ నెల 14 వరకు రాష్ట్రంలో భారీవర్షాలు కురిసే అవకాశం



తెలంగాణలోని ఉత్తర తెలంగాణ జిల్లాల్లో ఇవాళ భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇవాళ ఆదిలాబాద్, కొమురం భీం ఆసిఫాబాద్, నిర్మల్, నిజామాబాద్, రాజన్న సిరిసిల్ల, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేసినట్లు వాతావరణ కేంద్రం తెలిపింది. ఉపరితల ఆవర్తనం ప్రభావంతో ఈ నెల 14వ తేదీ వరకు భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. రేపు, ఎల్లుండి ఉత్తర, తూర్పు తెలంగాణ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వివరించింది. రేపు(గురువారం) కొమురం భీం ఆసిఫాబాద్, మంచిర్యాల, మహబూబాబాద్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందున ఈ జిల్లాలకు ఎల్లో హెచ్చరికలు జారీ చేశారు. అలాగే హైదరాబాద్‌లో నాలుగు రోజుల పాటు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది.అలాగే యూసఫ్‌గూడ, మధురానగర్, అమీర్‌పేట్, ఎస్ఆర్ నగర్, ఎర్రగడ్డ, సనత్ నగర్, జూబ్లీహిల్స్, బంజారాహిల్స్ పరిసర ప్రాంతాల్లో వర్షం కురుస్తోంది. సైదాబాద్, సరూర్‌నగర్, సంతోష్‌నగర్, పాతబస్తీ, బహదూర్ పుర, కిషన్ బాగ్, పురానపుల్, జూ పార్క్, మెహదీపట్నం, రేతి బౌలి, ఖైరతాబాద్, పంజాగుట్ట, మలక్‌పేట, కుత్బుల్లాపూర్, కొంపల్లి, సుచిత్ర, గుండ్లపోచంపల్లి, జీడిమెట్ల, సూరారం, జగద్గిరిగుట్ట, నాగారం ప్రాంతాల్లో వర్షం పడుతోంది. ఈ వర్షంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

## సూపర్ మార్కెట్లో ఫుడ్ సేఫ్టీ అధికారుల తనిఖీలు...

**-ఎక్స్పైడ్ ఎఫ్ఎస్ఐ బ్యాచ్ నెంబర్ లేనివి సీజ్...**
**-2006 చట్టం ఉల్లంగన ఇంప్రూవ్మెంట్ నోటీసులు జారీ...**
**-ప్రజలకు అమ్మే పదార్థాలు శుద్ధమైనవి నాణ్యమైనవిగా ఉండాలి...**
**-ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ అధికారి సుమన్ కళ్యాణ్..గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతి...**

**-యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి** బుధవారం రోజున



జిల్లా కలెక్టర్ అండ్ మెజిస్ట్రేట్ ఎం. హనుమంతరావు ఆదేశాల మేరకు ఆలేరు పట్టణం లోని మార్ట్ 9 సూపర్ మార్కెట్ ను ఫుడ్ సేఫ్టీ డిజిగ్నేటెడ్ ఆఫీసర్ డాక్టర్ ఎం. సుమన్ కళ్యాణ్ , గెజిటెడ్ ఫుడ్ ఇన్స్పెక్టర్ స్వాతితో కలిసి తనిఖీ చేశారు. ఎలాంటి అనుమతులు లేకపోవడాన్ని గుర్తించిన అధికారులు. సూపర్ మార్కెట్ ను అంతా పరిశీలించారు. ప్రజలకు అమ్ముతున్న ప్యాకింగ్ చేసిన ఆహార పదార్థాల పైన తయారీ తేదీలు , యఫ్ఎస్ఐ గుర్తింపు గానీ , బాచ్ నెంబర్ గాని , కంపెనీ పేరు గాని లేకపోవడంతో వాటిని సీజ్ చేశారు. తయారీ తేదీ ముగిసిన పదార్థాలు హానికర టీ పొడి , చింతపండులను ప్రజల ఆరోగ్య నిమిత్తము అక్కడికక్కడే ధ్వంసం చేసి నిర్వహణదారు లను హెచ్చరిస్తూ మార్కెట్లో అమ్ముతున్న ఆహారపదార్థాలకు సంబంధించినవి ఇతరములు గాని తప్పకుండా యఫ్ఎస్ఐ గుర్తింపు పొందినవి బ్యాచి నెంబర్ ఉండేటట్లుగాను తయారీ తేదీ , తేదీ ముగిసినవి ఉ ండకుండా చూసుకోవాలని తేదీ ముగిసిన ఆహార పదార్థాలను అమ్మకుండా తొలగించి వేయాలని హెచ్చరించారు. ప్రజలకు అందిస్తున్న ఆహార పదార్థాలు నాణ్యతతో కూడినవై ఉండాలని పలు సూచనలు చేశారు. యఫ్ఎస్ఐ ఏ సిటీ 2006 చట్టం ఉల్లంగించినందుకు గాను ఇంప్రూవ్మెంట్ నోటీసులు కూడా ఇచ్చారు. ప్రజలకు అందిస్తున్న ఆహార పదార్థాలు శుద్ధమైనవిగాను నాణ్యమైనవి గాను ఉండేటట్లు జాగ్రత్తగా తీసుకోవాలని సూపర్ మార్కెట్ యాజమాన్యులను హెచ్చరించారు.

## 108 బంగారు పుష్పాలతో శ్రీవారికి అష్టదళ పాదపద్మార్చన

**-అంగరంగ వైభవంగా స్వర్ణగిరీశుడి నిత్య కళ్యాణ మహోత్సవం...**
**-మాడవీధులలో శ్రీనివాసునికి తిరువీధి ఉత్సవ సేవ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ ప్రముఖ పుణ్యక్షేత్రమైన యాదాద్రి తిరుమల స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దేవస్థానం లో శ్రీ పద్మావతి



అమ్మవారికి నిత్యార్చనలు పూర్తి అయిన అనంతరం నవ కలశ పూర్వక పంచామృతాభిషేకం నిర్వహించారు. బుధవారం సందర్భంగా స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారి దివ్య పాదారవింద ములకు ఒక వంద ఎనిమిది బంగారు అష్టదళ పద్మ పుష్పాలతో శ్రీవారికి అష్టోత్తర శత నామాలతో అష్టదళ పాదపద్మార్చన సేవ చేయడం జరిగింది. ఉదయం 10:30 లకు పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి నిత్య కళ్యాణ మహోత్సవం ఆలయ ప్రధానా అర్చకులు దిట్టకవి శ్రవణ్ స్వామి దివ్యకరములచే అంగరంగ వైభవంగా నిర్వహించారు. నిత్య అన్న ప్రసాద వితరణలో భాగంగా నేడు సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 లకు స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు. అనంతరం స్వామి వారు దేదీప్యమానంగా వెలుగు తున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చినట్లు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త మానేపల్లి రామారావు చైర్మన్లు మానేపల్లి మురళీకృష్ణ గోపికృష్ణలు తెలిపారు.

## రజాకారుల అరాచకాలపై ఎర్రజెండా పట్టి తరిమింది ఐలమ్మ...




**-వీరనారి ఐలమ్మకు విప్లవ జోహార్లు...**
**-చాకలి ఐలమ్మ నేటి మహిళలకు స్ఫూర్తిదాయకం కావాలి...**
**-ఐద్వా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ సాయుధ పోరాట వీర నారి చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలను బుధవారం రోజు తీరం దాసు గోపి హాల్ లో అఖిలభారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కార్యదర్శి బట్టుపల్లి అనురాధ మాట్లాడుతూ చమట మాది , చేను మాది , పంట మాది , మా బతుకులపై మీ పెత్తనం ఏంది..? అని దోపిడి దొరలకు ఎదురు తిరిగి వీరవనితగా నిలిచిన మన ఐలమ్మ నేటి మహిళలకు స్ఫూర్తిదాయకం అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం , భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం , ధరలకు , దేశ్ముకులకు వ్యతిరేకంగా పోరాడింది. ఐలమ్మ ది ఆర్థికంగా వెనుకబడిన కుటుంబం చాకలి వృత్తి వారికి ఆధారం. విసునూరు దేశ్ముఖ్ , రజాకారుల అరాచకాలపై ఎర్రజెండా పట్టి ఎదురు తిరిగింది. చుట్టుపక్కల ప్రజలను చైతన్య పరిచి నైజాం అరాచకాలను తిప్పి కొట్టడానికి ధైర్యంతో ముందుకెళ్లిన వీరనారి చిట్యాల ఐలమ్మ వారి స్ఫూర్తి నేటి తరానికి స్ఫూర్తి దాయకం అన్నారు. ఐలమ్మ స్ఫూర్తితో ప్రజలను ఏకం చేసి పోరాటం చేయడమే వీరనారి ఐలమ్మకు ఘన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కోశాధికారి కల్లూరి నాగమణి , ఐద్వా నాయకురాలు కొత్త లలిత , బూడిద రాజల్ల , గంధమల్ల రేణుక , శ్రావణి , భార్గవి , లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక ఇబ్బందులతో జిమ్ ట్రైనర్ ఆత్మహత్య...



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 10 మన వార్త :** అల్వాల్ వెంకటాపురం నికి చెందిన జిమ్ ట్రైనర్ వినోద్ ఆర్థిక ఇబ్బందులు తట్టుకోలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు అని స్థానిక సమాచారం ప్రకారం, వినోద్ పలు జిమ్ సెంటర్లలో ట్రైనర్గా, అలాగే ప్రైవేట్ కోచింగ్ ట్రైనర్గా కూడా పనిచేసేవాడని.గత కొంత కాలంగా ఆర్థిక సమస్యలు తీవ్రంగా పెరగడంతో మానసిక వేదనకు గురైన వినోద్ ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్నట్టు పోలీసులు వెల్లడించారు.అయితే, వినోద్ గతంలో కొన్ని క్రిమినల్ కేసుల్లో నిందితుడిగా ఉన్నట్టు పోలీసులు గుర్తించారు. ఒక హత్య కేసు, అలాగే ఒక యువతిని మోసం చేసిన కేసులు కూడా అతని పై నమోదై ఉన్నాయని సమాచారం.ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. స్థానికులు వినోద్ ఆత్మహత్యతో దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

## తెలంగాణ హక్కుల బావుటా చాకలి ఐలమ్మ...

**-ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శం కావాలి...**
**-భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి...**
**-జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి** వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరనారి చిట్యాల ఐలమ్మ ఉద్యమ స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శనీయమని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి అన్నారు. బుధ వారం రోజు జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్. ఈ సందర్భంగా అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ భూమి



కోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన మహత్తరమైన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఐలమ్మ పొలం పంట చేను పై దాడి చేసి పండించిన పంట తీసుక పోవడానికి విసునూరు దొరలు వస్తే అప్పటి సంఘం అండతో రోకలి బండ తీసుకుని తరిమికొట్టిన వీర వనిత ఐలమ్మ అని కొనియాడారు. ఆ పోరాటమే దొరలకు వ్యతిరేకంగా సామాన్యులు కూడా తిరగబడగలం అని ధైర్యాన్ని నింపిందని అన్నారు. తెలంగాణ సాయుధ పోరాటాన్ని హిందూ ముస్లిం ఘర్షణ గా చూపిస్తు ప్రజల మధ్య చిచ్చు పెట్టాలని చేస్తున్న బిజెపి ఆర్ఎస్ఎస్ కుట్రలను తిప్పి కొట్టాలని పిలుపునిచ్చారు. తెలంగాణ సాయుధ పోరాటంలో కులాలు , మతాలకు అతీతంగా భీమిరెడ్డి నరసింహారెడ్డి ఆరుట్ల రామచంద్రారెడ్డి , మల్లు స్వరాజ్యం , షోయాబుల్లా ఖాన్ , బందగి ముగ్ధమ్ మొయినుద్దీన్ లాంటి ఎందరో వీరుల రక్త తర్పణంతో పదివేల ఎకరాల భూమి పంపిణీ జరిగిందని 4 వేల గ్రామాలు స్వతంత్ర రాజ్యాలుగా ఏర్పడ్డాయని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ సంస్థల చైర్మన్ అవేస్ చిస్తి , పిసిసి కార్యదర్శి పోత్నక్ ప్రమోద్ కుమార్ , పట్టణ కమిటీ అధ్యక్షుడు కూర వెంకటేష్ , మండల పార్టీ అధ్యక్షులు ఎలిమినేని కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సాయుధ పోరాటాల యోధురాలు చాకలి ఐలమ్మ...



**-కలెక్టరేట్ లో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు...**
**-ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం.**
**-నివాళులు అర్పించిన జిల్లా కలెక్టర్ హనుమంతరావు...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు , వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తి అందరికీ ఆదర్శం అని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. బుధవారం రోజు చాకలి ఐలమ్మ వర్ధంతిని పురస్కరించుకుని వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో కలెక్టరేట్ సమావేశం మందిరంలో వర్ధంతి కార్యక్రమంలో కలెక్టర్ హనుమంత రావు , రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి లతో కలిసి వివిధ శాఖల అధికారులు , వివిధ కుల సంఘాల ప్రతినిధులు చాకలి ఐలమ్మ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ భూమి కోసం , భుక్తి కోసం , వెట్టి చాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటానికి స్ఫూర్తినిచ్చిన చాకలి ఐలమ్మ సేవలు మరువ లేనివి అని అన్నారు. తొలి భూ పోరాటానికి నాంది పలికిన వీరమాత , సామాజిక ఆధునిక పరిణామానికి నాంది పలికిన స్త్రీ ధైర్యశాలి అని కొనియాడారు. చాకలి ఐలమ్మను ఆదర్శంగా తీసుకుని , ఆమె ఆశయాల సాధనకు కృషిచేయాలని పిలుపు నిచ్చారు. ఆమె ధీర చరిత్ర ప్రపంచవ్యాప్తంగా ప్రాచుర్యం పొంది ప్రజా పోరాటాలకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ రెవెన్యూ డివిజనల్ అధికారి శేఖర్ రెడ్డి , వెనుకబడిన తరగతుల జిల్లా అధికారి సాహితీ , జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి , వివిధ కుల సంఘాల నాయకులు , కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 10 మన వార్త :**మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో చిట్యాల ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా ఆమె చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువను ప్రపంచానికి చాటిచెప్పిన ధీరవనిత ఐలమ్మ మహిళా లోకానికి స్ఫూర్తి. ఆమె వీరత్వం తరతరాలకు ఆదర్శం అని స్మరించుకున్నారు.ఈ కార్యక్రమంలో అల్వాల్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు డోలి రమేష్,ఢిల్లీ పరమేష్, జేఏసీ సురేందర్ రెడ్డి,శోభన్ బాబు, శరణ్ గిరి, యాదగిరి గౌడ్,సందీప్, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్త రహదారుల మంజూరు కోసం ఎమ్మెల్యే కి వినతిపత్రం అందజేశారు

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 10 మన వార్త :** అల్వాల్ పరిధిలో పెరుగుతున్న నివాస, వాణిజ్య అవసరాలను దృష్టిలో ఉ ంచుకుని కొత్త రహదారుల మంజూరు అత్యవసరమని స్థానికులు కోరారు . హై టెన్షన్ లైన్ నుండి ఐజి విగ్రహం వరకు, అలాగే ఐజి విగ్రహం నుండి ఐస్ ఫ్యాక్టరీ వరకు కొత్త రహదారులు నిర్మించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు.ఈ మేరకు బిఆర్ఎస్ నాయకుడు ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వివిధ కాలనీల ప్రతినిధులు ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డికి వినతిపత్రం అందజేశారు.ప్రస్తుతం ఉన్న రహదారులు



పెరుగుతున్న ట్రాఫిక్‌ను తట్టుకోలేకపోతుండటంతో ప్రతిరోజూ రద్దీ, ప్రమాదాలు చోటుచేసుకుంటున్నాయని, దీనివల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రతినిధులు వివరించారు.తక్షణమే సంబంధిత శాఖలు స్పందించి కొత్త రహదారుల మంజూరు చేసి, నిర్మాణ పనులు వేగంగా ప్రారంభించాలని ఎమ్మెల్యేని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి, అల్వాల్ హిల్స్ కాలనీకి చెందిన భూపాల్ రెడ్డి, విఠల్ రెడ్డి, రాంగోపాల్ రావు, శ్రీనివాస్ రెడ్డి, భబిత రెడ్డి, మంజీరా కాలనీకి చెందిన రాజకుమార్, ఇందిరా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విముక్తి ఉద్యమాల దివిటె ఐలమ్మ




**హనుమకొండ సెప్టెంబర్10(మనవార్త ప్రతినిధి):**నాటి నిజాం పాలనలో రజాకర్లు,పాలకుర్తి భూస్వామ్య దొరలకి వ్యతిరేకంగా భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని బీసీ జాక్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ తిరునాహరి శేషు అభిప్రాయబడినారు. యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో కాకతీయ యూనివర్సిటీ బీసీ టీచర్స్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ తండు నాగయ్య అధ్యక్షతన జరిగిన చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ శేషు మాట్లాడుతూ వెట్టి చాకిరిని నిరాకరిస్తూ తాను పండించిన పంటను రక్షించుకోవడానికి నాటి పాలకుర్తి దేశ్ ముక్ విస్నూరి రామచంద్రారెడ్డిని రజాకర్లను ఎదిరించిన తీరు ఐలమ్మని వీర వనితగా నిలబెట్టటమే కాదు ఆమె చేసిన పోరాటం భూమిలేని పేదలకి భూమిని పంచే పోరాటాలకు నాంది పలికిందని అభిప్రాయపడ్డారు. భూమి నాది పంట నాది దోచుకెళ్లటానికి దొర ఎవ్వడు అని దేశ్ ముక్ లకి రజాకర్లకి వ్యతిరేకంగా ఐలమ్మ పోరాడిన తీరు నేటి తరం మహిళలకు ఆదర్శమని అభిప్రాయపడినారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ బ్రహ్మం, డాక్టర్ వెన్నంపల్లి విజయకుమార్, డాక్టర్ సతీష్,డాక్టర్ శ్రీధర్ కుమార్, డాక్టర్ శ్రీలత,డాక్టర్ సునీత,డాక్టర్ జ్యోత్స్న,డాక్టర్ సదానందం తదితరులు పాల్గొన్నారు.

## యూరియా కోసం చంటి పిల్లలతో నిరీక్షించిన మహిళా రైతులు...



**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 10 ( మన వార్తా ప్రతినిధి )** చిన్న శంకరంపేట మండలంలో రైతులకు ఎరువుల తిప్పలి తప్పడం లేదు ఓవైపు అధికారులు ఎరువుల కోసం ఆందోళన చెందొద్దని, రైతులకు సరిపడా యూరియా అందిస్తామని చెప్తున్నా ఇక్కడ మాత్రం యూరియా కోసం రాత్రింబవళ్లు వేచి చూడాల్సిన పరిస్థితి నెలకొంది, చిన్న శంకరంపేట మండలం గవలపల్లి శ్రీ రామలింగేశ్వర ఎరువుల దుకాణానికి యూరియా వచ్చిందన్న సమాచారం తెలుసుకున్న రైతులు ఉదయం 6 గంటల నుండి పడిగాపులు కాశారు మహిళలు తమ చంటి పిల్లలను ఎత్తుకొని వచ్చి వరుసలో నిలబడ్డారు, ఉదయం నుండి ఏమి తినకుండా వచ్చి తమ పిల్లలకు ఎరువుల దుకాణం వద్ద పాలిచ్చి ఆకలి తీర్చిన తల్లుల బాధ వర్ణనాతీతం, ఒకసారిగా రైతులు యూరియా కోసం రావడంతో పోలీసుల పహార మధ్య రైతు వేదికలో యూరియా టోకెన్లను అందజేశారు, ఈ సందర్భంగా మహిళా రైతు లావణ్య మాట్లాడుతూ చంటి పిల్లలతో ఉదయం ఇక్కడికి రావడం జరిగిందని యూరియా వచ్చిందన్న సమాచారం తెలుసుకొని వస్తే ఒకరికి ఒక సంచి మాత్రమే ఇవ్వడం జరుగుతుందని పంట కలుపుకు వచ్చిన యూరియా లేక ఇబ్బందులు పడుతున్నామని ఇచ్చిన యూరియా కూడా తమ వరి పొలానికి సరిపోవడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు, చంటి పిల్లతో ఇంట్లో పనులను వదులుకొని రావడం జరిగిందని, వైపు యూరియా దొరుకుతుందో లేదో అనే ఆవేదన ఓవైపు చంటి పిల్లల ఏడుపు ఆకలి ఎలా తీర్చాలని బాధ తో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, యూరియా దొరకక కుటుంబం సభ్యులమంతా కూడా ఉదయం నుండి ఎరువుల దుకాణాల వద్దకు పరుగులు తీసి వరుసలో ఉండడం జరుగుతుందని ఇప్పటికైనా ప్రభుత్వం అధికారులు స్పందించి రైతులకు సరిపడా యూరియా అందించాలని వారు కోరారు, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్ మాట్లాడుతూ రైతులకు యూరియా కొరత లేదని నేడు మండలంలోని మూడు గ్రామాలకు యూరియా రావడం జరిగిందని మరో రెండు రోజుల్లో మరింత యూరియా మండలానికి రావడం జరుగుతుందని రైతులు యూరియా కోసం ఆందోళన చెందకూడదని తెలిపారు,

# ప్రతి పేద ఇంటికి ఇందిరమ్మ ఇల్లు



**-రాష్ట్ర మంత్రి కొండా సురేఖ...**

**వరంగల్ సెప్టెంబర్10(మనవార్త ప్రతినిధి):**ప్రతి పేద ఇంటికి.ఇందిరమ్మ ఇళ్లు ఇస్తామని.విడతలవారీగా అర్హులందరికీ ఇండ్లు ఇస్తామని రాష్ట్ర మంత్రి కొండా సురేఖ హామీనిచ్చారు.బుధవారం వరంగల్ పర్యటనలో ఉన్న మంత్రి సురేఖ వరంగల్ ఈస్ట్ లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇల్లు సాంక్షన్ పత్రాలు అందజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ. ఇందిరమ్మ ఇంటి నిర్మాణం పూర్తి చేసుకున్న లబ్ధిదారుడికి ఐదు లక్షలు రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందజేస్తుందని వివరించారు.గత ఎన్నికలకు ముందు ప్రజా ప్రభుత్వం ఇచ్చిన హామీలతో పాటు నూతన హామీలను అమలు చేస్తున్నట్లు తెలిపారు.పేదవారి ఆశయాన్ని నెరవేర్చడం కోసం రాష్ట్రం ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను చేపడుతుందన్నారు. ఎన్నికల ముందు నియోజకవర్గ అభివృద్ధి కోసం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తామని మంత్రి సురేఖ తెలిపారు.వరంగల్ తూర్పు నియోజకవర్గంలో అత్యంత నిరుపేద అర్హులకు ఇందిరమ్మ ఇల్లు మంజూరయ్యేలా ప్రభుత్వం పారదర్శకంగా పోర్టల్ ద్వారా మంజూరు చేస్తున్నట్లు తెలిపారు. మంజూరి పత్రాలు స్వీకరించిన లబ్ధిదారులు త్వరగా ఇళ్ళను నిర్మించుకోవాలని కోరారు.తెలంగాణ ప్రజా ప్రభుత్వంలో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం,రూ.500 రూపాయలకే సబ్సిడీపై గ్యాస్ సిలిండర్,200 యూనిట్స్ వరకు ఉచిత విద్యుత్ అందిస్తున్నామన్నారు.వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పేదల సమస్యలు మానవత దృక్పథంతో అధికారులు పరిశీలించి త్వరితంగా పరిష్కరించాలన్నారు.నిరుపేదలు గుడిసెలలో,అద్దెకు ఉంటూ సుదీర్ఘ కాలంగా ఇండ్ల నిర్మాణాలకు వేచి చూస్తున్నారన్నారు.అటువంటి పేద వారి కలలను రాష్ట్ర ప్రభుత్వం నిజం చేస్తున్నదని అన్నారు.అధికారంలోకి వచ్చిన వెంటనే ఇచ్చిన మాటకు కట్టుబడి మహిళల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలు తీసుకువచ్చారని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ల మంజూరు కార్యక్రమం నిరంతరమని,ఇల్లు రాని నిరుపేదలు నిరుత్సాహపడవలసిన అవసరం లేదని,అర్హులైన ప్రతినిరుపేదకు తప్పనిసరిగా ఇల్లు మంజూరు చేస్తామన్నారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో అభివృద్ధి, సంక్షేమం జోడొద్దుల్లా ముందుకు తీసుకెళుతున్నారని మంత్రి సురేఖ తెలిపారు.

# తెలంగాణ పోరాట అస్తిత్వం చాకలి ఐలమ్మ



**-బీఆర్ఎస్ సీనియర్ నాయకులు నార్లగిరి రమేష్...**

**హనుమకొండ,సెప్టెంబర్10(మనవార్త ప్రతినిధి):**బాలసముద్రంలోని హనుమకొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని బుధవారం రోజున నిర్వహించారు.బీఆర్ఎస్ శ్రేణులు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూల మాలలు వేసి, నివాళులు అర్పించారు.తెలంగాణ రైతాంగ పోరాట యోధురాలు అని కొనియాడారు.చాకలి ఐలమ్మ పీడిత వర్గాల ప్రతీక అని అన్నారు.అన్యాయాన్ని ఎదురించిన వీరవనిత తెలిపారు.కార్యక్రమంలో పశ్చిమ నియోజకవర్గ కో ఆర్డినేటర్ పులి రజినీకాంత్,నాయకులు సల్వాజీ రవీందర్ రావు,నాయీముద్దీన్, హరి రమాదేవి,రఘు,యాదగిరి, మూటిక రాజు,జానకి రాములు,దేవమ్మ,శ్రీకాంత్ చారి,మహేష్,వీరస్వామి,అఫ్జల్, ఖలీల్,రాజ్ కుమార్,కోటి లింగం, శ్రీధర్ రావు,సర్దార్ తదితరులు పాల్గొన్నారు.

## హనుమకొండ జేఎన్ఎస్ లో నవంబర్ 10నుండి 23వరకు ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీ



**-హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్...**

**హనుమకొండ సెప్టెంబర్ 10(మనవార్త ప్రతినిధి):**ఆర్మీలో చేరేందుకు గత కొన్ని నెలల క్రితం ఆన్లైన్ విధానంలో పరీక్ష నిర్వహించగా అందులో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు హనుమకొండ జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో నవంబర్ 10నుండి 23వ తేదీ వరకూ ఆర్మీ రిక్రూట్ మెంట్ ర్యాలీని ఆర్మీ అధికారులు నిర్వహిస్తారని హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ అన్నారు.బుధవారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాలులో పరీక్ష ఉత్తీర్ణులైన అభ్యర్థులకు నిర్వహించనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ గురించి ఆర్మీ అధికారులు జిల్లా కలెక్టర్,వివిధ శాఖల అధికారులతో సమావేశమై ర్యాలీ నిర్వహణకు సంబంధించిన ఏర్పాట్లపై చర్చించారు.ఈ సందర్భంగా సికింద్రాబాద్ లోని ఆర్మీ రిక్రూట్మెంట్ కల్నల్ సునీల్ యాదవ్ మాట్లాడుతూ ఆర్మీలో అగ్ని వీర్ నియామకాల కోసం గతేడాది హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహించినట్లు చెప్పారు.ఈసారి హనుమకొండ లోని జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో ఆర్మీలో అగ్ని వీర్ ల నియామకాల ఇప్పటికే దరఖాస్తు ఆన్లైన్ విధానంలో నిర్వహించిన పరీక్షలో ఉత్తీర్ణులైన అభ్యర్థులకు ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.9వేల మంది వరకు అభ్యర్థులు పరీక్షలో ఉత్తీర్ణులయ్యారని తెలిపారు. ఉత్తీర్ణులైన అభ్యర్థులకు రన్నింగ్ టెస్ట్ తో పాటు శారీరక సామర్థ్య పరీక్షలు,మెడికల్ టెస్ట్, విద్యార్హతల ధ్రువ పత్రాలను పరిశీలించనున్నట్లు పేర్కొన్నారు. నవంబర్ 10 నుండి 23వ తేదీ వరకు జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ ని విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా అధికార యంత్రాంగం తోడ్పాటునందించాలని అన్నారు. స్టేడియంలో ట్రాక్ తో పాటు బ్యారికేడింగ్,టెంట్లు,షామియానాలు,విద్యుద్దీపాలు, సీసీ కెమెరాలు,జనరేటర్,మొబైల్ టాయిలెట్స్,తాగునీరు,తదితర సదుపాయాలు కల్పించాలన్నారు. పోలీస్ బందోబస్తు,మెడికల్ టీం, అగ్నిమాపక,108 వాహనాలు అందుబాటులో ఉండాలని సూచించారు.ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీ నిర్వహణకు సంబంధించిన వివిధ అంశాలను తెలియజేస్తూ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా జిల్లా కలెక్టర్,వివిధ శాఖల జిల్లా అధికారుల దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్ మాట్లాడుతూ నవంబర్ 10 నుండి 23వ తేదీ వరకు జరగనున్న ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీకి వివిధ శాఖల సమన్వయంతో అన్ని ఏర్పాట్లను పూర్తి చేస్తామని ఆర్మీ అధికారులకు వివరించారు. రాష్ట్రంలో గతేడాది హైదరాబాద్ లోని గచ్చిబౌలి స్టేడియంలో నిర్వహించగా ఈ ఏడాదిలో హనుమకొండ జిల్లాలో ఆర్మీ రిక్రూట్మెంట్ ర్యాలీని నిర్వహించే అవకాశం దక్కడంతో విజయవంతంగా నిర్వహించేందుకు జిల్లా యంత్రాంగం తరపున అన్ని ఏర్పాట్లు పూర్తి చేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి వై.వి.గణేష్,ఆర్మీ మేజర్ ప్రకాష్ రాయ్,ఆర్మీ అధికారులు గురు దయాల్ సింగ్,సుభాష్, వి.వి.నాయుడు,వినోద్ కుమార్ శర్మ, మనీష్ కుమార్,ఆర్డిఓ రాథోడ్ రమేష్,డిఆర్డివో మేన శ్రీను,డీఎంహెచ్వో డాక్టర్ అప్పయ్య,సిపిఓ సత్యనారాయణరెడ్డి,మున్సిపల్ డిప్యూటీ కమిషనర్ రవీందర్, స్పోర్ట్స్ అధికారి అశోక్ కుమార్, హనుమకొండ ఏసిపి నరసింహారావు,మేరా యువభారత్ డిప్యూటీ డైరెక్టర్ అన్వేష్,విద్యుత్ శాఖ ఎస్ఈ మధుసూదన్ రావు,ఇతర శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## దొర గాడిలు బద్దలు కొట్టి భూస్వాములను తరిమికొట్టిన "విరవనీత చాకలి ఐలమ్మ"



**-రజక అభివృధి సంస్థ చేవెళ్ల నియోజకవర్గం అధ్యక్షులు అరవింద్ రజక...**

**మొయినాబాద్ సెప్టెంబర్ 10, మనవార్త :**మన వార్త ప్రతినిధి మొయినాబాద్ మండల కేంద్రంలో విరనారి చాకలి ఐలమ్మ 40 వర్ధంతి మొయినాబాద్ రజక సంస్థ అధ్యక్షులు చాకలి వినోద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది.. రజక సంఘం మొయినాబాద్ అధ్యక్షులు చాకలి వినోద్ మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం వెట్టి చాకిరీ విముక్తి కోసం పోరాడిన విరవనీత భూస్వాముల గుండెలో వణుకు పుట్టిచ్చిన వ్యక్తి చాకలి ఐలమ్మ అని పేర్కొన్నారు.చేవెళ్ల అభివృధి సంస్థ చేవెళ్ల యువసేన అధ్యక్షులు అరవింద్ రజక మాట్లాడుతూ ఆమె జీవితం మొత్తం నిరుపేద ప్రజల కోసం నిరంతరం పోరాడింది అని దొరలను తరిమి కొట్టిన విరవనీత అని ప్రతి ఒక్కరు చాకలి ఐలమ్మ ను ఆదర్శంగా తీసుకోవల్లన్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం జనరల్ సెక్రటరీ బుల్లెట్ పాండు,రజక అభివృధి సంస్థ చేవెళ్ల అధ్యక్షులు చాకలి మల్లేష్, మొయినాబాద్ మండల ఉపాధ్యక్షులు చాకలి శ్రీనివాస్, లవని మల్లేష్, మండల జనరల్ సెక్రటరీ చాకలి విక్రమ్, మొయినాబాద్ పిఏసీఎస్ మాజీ చైర్మన్ మందడి చంద్రారెడ్డి, చాకలి బిక్షపతి, చాకలి శ్రీనివాస్, మొయినాబాద్ కాంగ్రెస్ యువ నాయకులు గుర్రాల భాస్కర్, సంపంగి సంజయ్ కుమార్, చాకలి ఐలమ్మ అభిమానులు పెద్ద ఎత్తున్న పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఘణ నివాళి



**హనుమకొండ సెప్టెంబర్10(మనవార్త ప్రతినిధి):**చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా శాయంపేటలోని ఐలమ్మ విగ్రహానికి వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ చాకలి ఐలమ్మ తెలంగాణ సాయుధ పోరాటంలో స్ఫూర్తిదాయక పాత్ర పోషించారు. సామాజిక సమానత్వం కోసం ఆమె చేసిన త్యాగాలు మనం ఎప్పటికీ మరచిపోలేం.యువత ఆమె జీవితాన్ని ఆదర్శంగా తీసుకుని సమాజ సేవలో పాల్గొనాలి అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ తోట వెంకటేశ్వర్లు,స్థానిక డివిజన్ కార్పొరేటర్ మామిండ్ల రాజు యాదవ్,డివిజన్ అధ్యక్షులు సురేందర్,కుమార్ యాదవ్ మరియు స్థానిక నాయకులు,అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా వైద్యాధికారి...



**నార్సింగి సెప్టెంబర్ 10 ( మన వార్త ప్రతినిధి )** నార్సింగ్ మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్యాధికారి డాక్టర్ శ్రీరామ్ ఆకస్మిక మతానికి చేశారు, ఆస్పత్రికి సంబంధించిన పలు రికార్డులను ఆయన పరిశీలించారు, టీవీ కార్యక్రమం పై వైద్యులతో ఆయన సమీక్షించారు, వర్షాకాలంలో వచ్చే వ్యాధులపై తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలను ఆయన తెలియజేశారు, వర్షాకాలంలో గ్రామాలలో ఆరోగ్య శిబిరాలను నిర్వహించాలని నాణ్యతతో కూడిన వైద్యం అందించాలని ఈ సందర్భంగా ఆయన వైద్య సిబ్బందికి సూచించారు, ఆస్పత్రి పరిసరాలను ఆయన పరిశీలించారు, ఆస్పత్రికి వచ్చే రోగుల పట్ల మర్యాదగా ప్రవర్తిస్తూ వారికి ప్రభుత్వ వైద్యులపై నమ్మకం కలిగే విధంగా వైద్యం అందించాలని తెలిపారు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం రికార్డులను పరిశీలించి పరిసరాలను పరిశీలించి ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు,ఈ కార్యక్రమంలో ఏవో డాక్టర్ హరిప్రసాద్, మండల వైద్యాధికారులు డాక్టర్ రేఖ, డాక్టర్ రవికుమార్, డాక్టర్ వైశాలి , వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా అర్పించిన అర్పించిన ఎమ్మెల్యే



**సెప్టెంబర్ 10 మన వార్త ప్రతినిధి కూకట్పల్లి.** బుధవారం చాకలి ఐలమ్మ వర్ధంతి సందర్భంగా కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు మాజీ కార్పొరేటర్ పగుడాల బాబురావు బాలాజీ నగర్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలుమాలు వేసి నివాళులర్పించారు.

## తెగువకు మారుపేరు చిట్యాల ఐలమ్మ మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య



**కల్వకుర్తి. సెప్టెంబర్. 10 మన వార్త ప్రతినిధి** తెలంగాణ రైతంగా సాయుధ పోరాట యోధురాలు చిట్యాల ఐలమ్మ సేవలు చిరస్మరణీయమని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. జిల్లెల్ల గ్రామ రజక సంఘం అధ్యక్షులు ఎముక రవి ఆధ్వర్యంలోఐలమ్మ 41వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వర్ధంతి వేడుకలకు సర్పంచ్ ల సంఘం మాజీ అధ్యక్షులు ఎముక జంగయ్య, మాజీ ఉప సర్పంచ్ పి. పాండు గౌడ్, సెక్రెటరీ తిరుపతి గౌడ్ , మాజీ వార్డ్ మెంబర్ కె. రవిగౌడ్,జి. పాండురంగారెడ్డి, మాజీ కోఆప్షన్ నెంబర్ బాల్ జంగయ్య హాజరై ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య మాట్లాడుతూ భూమి, భుక్తి విముక్తి కోసం తన సర్వస్వాన్ని త్యాగం చేసిన యోధురాలు అన్నారు. సబ్బండ వర్గాల ఆత్మగౌరవానికి మహిళా చైతన్యానికి ఆమె దిక్సూచి అని పేర్కొన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటాన్ని ముక్కవోని ధైర్యంతో నడిపించి ,బడుగు బలహీన వర్గాలలో ఐక్యతను, చైతన్యాన్ని నింపిన మహనీయురాలన్నారు. జమీందార్, దేశ్ముఖ్ పెట్టుబడుదారులను తరిమికొట్టి దున్నేవాడిదే భూమి అని గొంతెత్తి చాటిందన్నారు. ఆమె ఆశయ సాధన, లక్ష్యం నేటి యువతకు ఆదర్శప్రాయమని మాజీ సర్పంచ్ ఎముక జంగయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ మెంబర్లు జి. మహేందర్ స్థానిక నాయకులు ముత్యాల రమేష్, చి. మల్లయ్య , బీరయ్య, సాయి, పి. శ్రీశైలం, సత్యనారాయణ, సత్తయ్య, నాగరాజు, శ్రీను , రజక సంఘం నాయకులు ఎ. గణేష్ , ఎ. మల్లికార్జున్, ఏ . ఈదమయ్య, ఏ. రామకృష్ణ, పి. వెంకటేష్,పి. రామ స్వామి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కలిసి కదులుదాం మండలాన్ని అభివృద్ధి చేసుకుందాం...



**నార్సింగి సెప్టెంబర్ 10 ( మన వార్త ప్రతినిధి)** నార్సింగి 2022 న అప్పటి ప్రభుత్వం మండల విద్యాధికారి కార్యాలయ భవన నిర్మాణానికి పాఠశాల విద్యా శాఖ డైరెక్టర్ నిధుల నుంచి 40.7 లక్షల నిధులు మంజూరు చేసారు. అప్పట్లో నిర్మాణానికి నోచు కోకుండా రెండు నెలల క్రితం భవన నిర్మాణానికి స్థానిక తహశీల్దార్ భూమిని మంజూరు చేయగా, ఎంఈఓ గంగా బాయి, ఏఈ, నాయకులు తదితరుల సమక్షం భూమి పూజ నిర్వహించి నిర్మాణం మొదలు పెట్టారు. కాంట్రాక్టర్ భవన పునాదుల నిర్మాణం కోసం గుంతలు కూడా తీశారు. కొందరు భవనానికి దారి కోసం పేచీ పెట్టారు. దారి ఇటు నుంచి ఇవ్వాలంటే అటు నుంచి అంటూ అభ్యంతరం తెలుపడం తో భవన నిర్మాణం ఆగిపోయింది. గత సోమవారం జెడ్పీటీసీ, ఎంపీటీసీ ల ఎన్నికల నిర్వహణ కోసం ఎంపీడీఓ కార్యాలయంలో జరిగిన అన్ని రాజకీయ పార్టీల నాయకుల సమావేశంలో స్థానిక ప్రెస్ క్లబ్ సభ్యులు ఎంపీడీఓ ఆనంద్, రాజకీయ పార్టీల నాయకుల తో ఎంఈఓ భవన నిర్మాణం కోసం చర్చించి రాజకీయాలకు అతీతంగా మండల అభివృద్ధి, భవన నిర్మాణం కోసం కలిసి ముందుకు రావాలని, సమస్యను కలిసి మెలిసి పరిష్కరించాలని కోరారు. సానుకూలంగా స్పందించిన నాయకులు బుధవారం నిర్మాణ స్థలానికి చేరుకుని ఎంపీడీఓ ఆనంద్, ఏఈ అరవింద్, ఈఓ నాగభూషణం సమక్షంలో అభ్యంతరం తెలిపిన వారితో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. పోలీస్ స్టేషన్ వెనుక వైపు నుంచి భవనానికి దారి ఏర్పాటు చేయాలని నిర్ణయించగా వారు సమ్మతించారు. సమస్య పరిష్కారం అవ్వడం తో భవన నిర్మాణం వెంటనే మొదలు పెట్టాలని సదరు కాంట్రాక్టర్ కు సూచించారు. ఇదిలా ఉండగా మండల అభివృద్ధి కోసం రాజకీయ పార్టీల నాయకులు ఒక్క తాటి పై రావడం తో మండల ప్రజలు హర్షం వ్యక్తం చేయడం తో పాటు ప్రశంసిస్తున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సత్యనారాయణ, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మైలారం బాబు, బీజేపీ పట్టణ అధ్యక్షుడు నరసింహులు, బీజేపీ మాజీ మండల అధ్యక్షుడు బాల్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ నుంచి ఇందిరమ్మ కమిటీ సభ్యుడు రాజేష్, నాయకులు జహీర్, ప్రభాకర్, బోండ్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ పద్ధతులపై రైతులకు అవగాహన...




**చిన్న శంకరంపేటసెప్టెంబర్ 10 ( మన వార్త (ప్రతినిధి)** చిన్న శంకరంపేట పంటల సస్యరక్షణ చర్యల్లో చేపట్టవలసిన సమయంలో రైతులు రక్షణ దుస్తులు ధరించిన తర్వాతనే పురుగుల మందులు స్ప్రే చేయాలని కేంద్రీయ సమగ్ర సస్యరక్షణ కేంద్రం హైదరాబాద్ ప్లాంట్ ప్రొడక్షన్ అధికారి సునీత మరియు జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్ సూచించారు బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో రైతులకు సమగ్ర సస్యరక్షణ హెచ్ఆర్డి శిక్షణ చర్యలపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు, ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పురుగుల మందులు పంటలపై చల్లే సమయంలో రైతులు తీసుకోవలసిన చర్యలపై డెమో ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందిని యాంత్రిక పద్ధతుల ద్వారా సేంద్రియ జీవన యాంత్రిక పద్ధతుల ద్వారా రైతులు విత్తనం నాటినపడి నుండి పంటలు తీసే వరకు రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు, వ్యవసాయంలో పంట మార్పిడి ఎర్ర పంటలు మిత్ర పురుగుల గురించి విత్తన శుద్ధి ఉపయోగాల గురించి తెలియజేయడం జరిగిందన్నారు, వరి పంటలో పురుగు తెగులు నివారణకు పాటించవలసిన సమస్యలపై సస్యరక్షణ చర్యలపై అవగాహన కల్పించడం జరుగుతుందన్నారు అనంతరం రుద్రారం గ్రామానికి చెందిన పుప్పలశ్రీనివాస్ వ్యవసాయ పొలంలో లింగాకర్షణ బుట్టలపై అవగాహన కల్పిస్తూ డెమో నిర్వహించారు, ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి దేవకుమార్, వ్యవసాయ అధికారులు వెంకటరెడ్డి, ఉదయ శంకర్, మండల వ్యవసాయ అధికారి లక్ష్మీ ప్రవీణ్, రవి, మండలంలోని ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## సింగరేణి ప్రైవేట్ కాన్వేయన్స్ డ్రైవర్స్ వేతనాలను తక్షణమే పెంచాలి ఏఐటియుసి నాయకుల పిలుపు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 10( మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సింగరేణి కొత్తగూడెం కార్పొరేట్ లో ఆల్ డిపార్ట్మెంట్స్ లో పనిచేస్తున్న ప్రైవేట్ కాన్వేయన్స్ డ్రైవర్ల వేతనాల పెంపుదలకు యజమానులు తక్షణమే చర్చలకు రావాలని సామరస్య వాతావరణం లో వేతనాలు పెంచుకోవడానికి సిద్ధపడాలని ఏఐటీయూసీ సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ కార్యదర్శి యర్రగాని కృష్ణయ్య, ఉపాధ్యక్షులు కే డబ్ల్యూ కిష్టోఫర్ లు విజ్ఞప్తి చేశారు. కొత్తగూడెం కార్పొరేటు డ్రైవర్స్ యూనియన్ కమిటీ సమావేశం లక్ష్మీనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో యూనియన్ కార్యదర్శి ఈ ప్రవీణ్,రంజిత్,వంశీ,సతీష్, పవన్,ధనరాజ్,లోకేష్, మునీర్ తదితరులు పాల్గొన్నారు.

## న్యూ శాయంపేట కూడలిలో ఐలమ్మ వర్ధంతి సందర్భంగా విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులు



**హనుమకొండ సెప్టెంబర్10(మనవార్త ప్రతినిధి):** వీరనారీ చాకలి చిట్యాల ఐలమ్మ వర్ధంతిని హనుమకొండ జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించగా ఘనంగా నివాళు లు అర్పించారు. హనుమకొండ న్యూ శాయంపేట కూడలి సమీపంలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు,హనుమకొండ జిల్లా కలెక్టర్ స్నేహ శబరీష్,వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద,అదనపు కలెక్టర్ సంధ్యారాణి,హనుమకొండ ఆర్డీఓ రాథోడ్ రమేష్,ఇతర అధికారులతో పాటు ప్రజా ప్రతినిధులు,కుల సంఘాల నాయకులు పాల్గొని పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం మాచిదేవ ట్రస్ట్ భవన్ లో ఏర్పాటుచేసిన చాకలి ఐలమ్మ చిత్రపటానికి ఎమ్మెల్యే, కలెక్టర్లు,అధికారులు పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తిని పలువురు గుర్తు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మామిండ్ల రాజు,బస్వరాజ్ కుమార్,చీకటి శారద ఆనంద్, మాచిదేవ ట్రస్ట్ మధు చందర్, వరంగల్ ఉమ్మడి జిల్లా రజక సంఘం ప్రధాన కార్యదర్శి చిట్యాల భిక్షపతి,కుల సంఘాల నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## మన బస్తీ బాట అంటు ప్రజాసమస్యలా పై పోరెత్తిన మారబోయిన రవి యాదవ్



**శేరిలింగంపల్లి,సెప్టెంబర్ 10 (వాన వార్త న్యూస్)** శేరిలింగంపల్లి నియోజకవర్గం పాపిరెడ్డి కాలనీ అండర్ పాస్ బ్రిడ్జిలో నిలిచిపోయిన మురికి నీటిని తొలగించాలని నిరసిస్తూ బుధవారం బి ఆర్ ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు మారబోయిన రవి యాదవ్ ఆధ్వర్యంలో మహిళలు యువకులు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు,ముందుగా ఉదయం తారా నగర్ లోని తుల్జా భవాని ఆలయంలో రవి యాదవ్ మహిళలు పురుషులతో కలిసి పూజలు నిర్వహించారు,శేరిలింగంపల్లి నియోజకవర్గంలో సమస్యలు ఉండకుండా ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆయన తుల్జా భవాని అమ్మవారికి మొక్కుకున్నారు,అక్కడినుండి శేరిలింగంపల్లి రైల్వే బ్రిడ్జి వరకు భారీ ఎత్తున ర్యాలీ నిర్వహించారు,అక్కడి నుండి పాపి రెడ్డి కాలనీ అండర్పాస్ రైల్వే బ్రిడ్జి వరకు పాదయాత్ర తో వచ్చి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి. స్థానిక ఎమ్మెల్యే కార్పొరేటర్ పనితీరు బాగాలేదని అండర్పాస్ రైల్వే బ్రిడ్జి సమస్య పూర్తి పరిష్కారం కావాలని కోరారు, మున్సిపాలిటీ వాళ్లు పాటించుకోవట్లేరు, ప్రభుత్వం పాటించుకోవట్లే,మరి మా బతుకులకి విలువ లేదా అని ఆవేదన పడుతున్నారు పాపిరెడ్డి ప్రజలు,కెసిఆర్ తెచ్చిన పదేండ్ల పాలనలో చేసిన రోడ్డులో ఇపుడు కాంగ్రెస్ ప్రభుత్వం శంకుస్థాపన చేసి కాంగ్రెస్ చేసింది అని చెప్పుకొచ్చారు, బి ఆర్ ఎస్ వాళ్లు వచ్చి ఫోటోలు దిగి ఫోతున్నారు అని అన్నారు మరి ఇపుడు కనులకి కనిపిస్తలేదా అని కార్పొరేటర్ ని ఎమ్మెల్యే గాంధీని ప్రశ్నిస్తున్నారు. ఈ కార్యక్రమం లో కే. ఎన్. రాములు,స్వామీనాథ్,వెంకటరెడ్డి, చారీ,శ్రీకాంత్ యాదవ్,శ్రీశైలం యాదవ్, గడ్డం శ్రీనివాస్,సురేష్ యాదవ్,గడ్డ మహేష్, గంగాధర్ గౌడ్,కొండకల శ్రీనివాస్,నవీన్ గౌడ్,సాయి నందన్ ముదిరాజ్,పవన్, స్వామి,రాజు గౌడ్,వడ్డే శ్రీనివాస్,జంగయ్య, బాలరాజు,శంకర్,మున్నా,రాజు గౌడ్, శ్రీకాంత్ రెడ్డి,కృష్ణ,రవి,మజీద్, వెంకటేష్, నర్సింహా,రామదేవి,స్వరూప,శశికల,దివ్య, నిరూప,అనిత,రాజేశ్వరి,ఆశ,నాగమణి తదితరులు పాలుగోన్నారు.

## మహిళా డాక్టర్ ని పెళ్లి పేరుతో మోసగించిన వ్యక్తిపై కేసు

**-25 లక్షలు15 తులాల బంగారం తీసుకున్నాడని బాధితురాలు ఫిర్యాదు...**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 10 మన వార్త :** పెళ్లి చేసుకుంటానని నమ్మించి 35 లక్షల రూపాయలు కాజేసి, అనంతరం బెదిరింపులకు పాల్పడుతున్న వ్యక్తిపై అల్వాల్ పోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం, అల్వాల్ హెచ్ఎంటీ కాలనీలో నివసించే మహిళా డాక్టర్కి గత ఏడాది ఆన్లైన్ ద్వారా సంగారెడ్డి జిల్లా అమీన్పూర్కు చెందిన ఏఎస్ఆర్. సుబ్రహ్మణ్యం (34) పరిచయమయ్యాడు. తాను వివాహం కాలేదని చెప్పి పెళ్లి చేసుకుందామని నమ్మించాడు. తదుపరి వ్యక్తిగత అవసరాలు ఉన్నాయని చెబుతూ డాక్టర్ వద్ద నుండి దశలవారీగా రూ. 25 లక్షలు తీసుకున్నాడు. అంతేకాకుండా, డాక్టర్ తల్లికి చెందిన 15 తులాల బంగారాన్ని కూడా తీసుకున్నట్లు బాధితురాలు తన ఫిర్యాదులో పేర్కొన్నారు. అయితే, కొంతకాలంగా పెళ్లి విషయమై ఒత్తిడి చేయడంతో సుబ్రహ్మణ్యం సంబంధాలు తెంచుకుని, డాక్టర్ ఫోన్ నంబర్ను బ్లాక్ చేశాడు. ఆరా తీస్తే అతనికి ఇప్పటికే వివాహం జరిగి,ఇద్దరు పిల్లలు ఉన్నట్లు బయటపడింది. ఈ విషయంపై ప్రశ్నించగా సోషల్ మీడియాలో అపకీర్తి చేస్తానని బెదిరించాడు. తాను మోసపోయానని భావించిన మహిళా డాక్టర్ అల్వాల్ పోలీసులకు ఫిర్యాదు చేయగా, పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## కళ్యాణ లక్ష్మి షాదీ ముబారక్ పేదింటి ఆడపడుచులకు ఒక వరం లాంటిది...



**-ఎమ్మెల్యే డాక్టర్ మైనంపల్లి రోహిత్...**

**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 10( మన వార్తా ప్రతినిధి )** పేదింటి ఆడపడుచులకు కళ్యాణ్ లక్ష్మి షాది ముబారక్ పథకం ఓ వరమని ఎమ్మెల్యే మైనపల్లి రోహిత్ అన్నారు బుధవారం మండల కేంద్రంలోని రైతు వేదికలో స్థానికతహసిల్దార్ మాలతి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన పాల్గొని 39 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, చెక్కులను ఆయన చేతుల మీదుగా అందజేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10 సంవత్సరాల కాలంలో గత ప్రభుత్వం పేదలకు ఒక రేషన్ కార్డు కూడా ఇవ్వలేదని, ఇల్లు లేని పేదలకు ఒక్క డబుల్ బెడ్ రూమ్ కూడా ఇవ్వలేదని, ఆయన అన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం విద్యా వైద్యానికి ప్రాధాన్యతను ఇస్తుందని నియోజకవర్గంలోని రామాయంపేట పట్టణంలో 200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలను నిర్మించుకోవడం జరుగుతుందన్నారు ప్రతి పేదవాడు సన్న బియ్యం తినాలనే ఉద్దేశంతో సన్న బియ్యం పథకం ద్వారా పేదలకు సన్న బియ్యం అందజేయడం జరుగుతుందని తెలిపారు, మెదక్ నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి పరచడం జరుగుతుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి గా నెరవేర్చడం జరుగుతుందని తెలిపారు, గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే ఇందిరమ్మ ఇండ్లు రావడం జరిగిందని మళ్లీ రేవంత్ రెడ్డి ప్రభుత్వంలోని ఇందిరమ్మ ఇండ్లు అందివ్వడం జరుగుతుందని తెలిపారు, రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక మెదక్ నియోజకవర్గం ఏడుపాయల దేవస్థానం అభివృద్ధి కోసం మెదక్ పట్టణంలోని చర్చి అభివృద్ధి కోసం నిధులు ఇవ్వడం జరిగిందని, గతంలో గత ముఖ్యమంత్రి మెదక్ వచ్చి నిధులు ఇస్తున్నట్లు పేపర్ చూపించాడు తప్ప ఎక్కడ కూడా నిధులు మంజూరు చేయలేదని ఆయన తెలిపారు,ఈ కార్యక్రమంలో తహశీల్దార్ మాలతి, ఆర్ఐ రాజు, నాయకులు మాజీ ఎంపీపీ అరుణ ప్రభాకర్, రాజిరెడ్డి, గోపాల్ రెడ్డి, మనోజ్ కుమార్, జనార్ధన్, పడాల సిద్ధి రాములు, రమేష్ గౌడ్, చిరంజీవి, రాజాసింగ్, బిక్షపతి, రాజశేఖర్ రెడ్డి, శివకుమార్, సిద్ధిరాములు, ఆయా గ్రామాల లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## రహీంఖాన్‌పేట ట్రాక్టర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం ఎన్నిక...



**ఇల్లంతకుంట,సెప్టెంబర్ 10 (మన వార్త ప్రతినిధి):** ఇల్లంతకుంట మండలంలోని రహీంఖాన్‌పేట గ్రామంలో ట్రాక్టర్ అసోసియేషన్ బుధవారం నూతన కార్యవర్గం ఎన్నికైంది. ఈ ఎన్నికల్లో సభ్యులంతా ఏకగ్రీవంగా కొత్త నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఉత్కం పర్శరాం గౌడ్, ఉపాధ్యక్షుడిగా మామిడి శ్రీనివాస్ పటేల్,క్యాషియర్‌గా పెంకాసు రమేష్ ముదిరాజ్ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు పర్శరాం గౌడ్ మాట్లాడుతూ ట్రాక్టర్ యజమానుల సమస్యల పరిష్కారం కోసం,రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని పనిచేస్తానని హామీ ఇచ్చారు.సంఘ బలపాటుతోనే గ్రామాభివృద్ధి సాధ్యమని,అందరూ ఐక్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూశాల అంజయ్య,ఏనుగుల మహేందర్,దొంతి మల్లయ్య, బత్తిని స్వామి,దామ అంజయ్య, కత్తి వీరయ్య, కూస నరేష్,అంతగిరి శ్రీనివాస్,చుక్క రమేష్,వరాల రాజు,పల్లె రాజు,దొంతి రవి,బత్తిని రాహుల్,ఉత్కం రాజు,తాడూరి లచ్చయ్య,ఏనుగుల రాజయ్య,కత్తి స్వామి,ఉత్కం వెంకటేశం,బిల్లవేని కన్నయ్య తదితరులు పాల్గొని కొత్త కార్యవర్గానికి శుభాకాంక్షలు తెలిపారు.

## సాయి హొటల్ యాజమాన్యం పై కేసు నమోదు చేయాలి...




**-బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్...**

**యాదాద్రి భువనగిరి జిల్లా సెప్టెంబర్ / 10 / మన వార్త జిల్లా ప్రతినిధి** యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి మండలం నాగిరెడ్డిపల్లి గ్రామంలోని స్థానిక సాయి హొటల్ యాజమాన్యం పై కేసు నమోదు చేయాలని బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు. బుధవారం రోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ బాలల హక్కులకు భంగం కలిగించే విధంగా , బాలలను పనిలో పెట్టుకొని , బాలిక చేత పనులు చేయించడం నేరమన్నారు. బాలిక ఆర్థిక పరిస్థితిని అవకాశంగా తీసుకుని బాలికను హొటల్ లో పనికి కుదుర్చుకొని , బాలిక చేత కస్టమర్లు తిన్న ప్లేట్లు , గ్లాసులు , మద్యం సీసాలను తీయించడం నేరమని తెలిసినా..చట్ట విరుద్ధంగా బాలలను పనిలో పెట్టుకొన్న నాగిరెడ్డిపల్లి సాయి హొటల్ యాజమాన్యం పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. బాలికను బాల సదనంలో చేర్పించి బడికి పంపాలని ఆయన కోరారు.

## గజవాడ లింగమ్మ కు నివాళులర్పించిన మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి...




**రామాయంపేట సెప్టెంబర్ 10 ( మన వార్త ప్రతినిధి)** మెదక్ జిల్లా రామయంపేట్ పట్టణంలో మాజీ కౌన్సిలర్ గజవాడ నాగరాజు తల్లి గజవాడ లింగమ్మ బుధవారం ఉదయం మృతి చెందారు. స్థానిక నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న మెదక్ జిల్లా బిఆర్ఎస్ అధ్యక్షురాలు మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి. రామయంపేట పట్టణానికి చేరుకొని గజవాడ లింగమ్మ మృతదేహంపై పూల మాల వేసి నివాళులర్పించారు, అనంతరం గజవాడ నాగరాజు ను పరామర్శించి మనోధైర్యాన్నిస్తు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ మున్సిపల్ చైర్మన్ పల్లె జితేందర్ గౌడ్. ఏఎంసీ చైర్మన్ బాదే చంద్రం.మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గంగా నరేందర్. మల్లికార్జున గౌడ్ . ఉమా మహేశ్వర్. మాజీ సర్పంచ్ సుభాష్ నాయక్. శ్రీకాంత్ సాగర్. రాజేందర్ గుప్తా,టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

## అపూర్వా చౌహాన్ ఐఏఎస్ ని కలిసిన కార్పొరేటర్ రాజ్ జితేందర్ నాథ్



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా సెప్టెంబర్ 10 మన వార్త :** అల్వాల్ సర్కిల్ లోని మచ్చ బొల్లారం డివిజన్ కార్పొరేటర్ రాజ్ జేథేందర్ నాథ్ కుకట్ పల్లి జోన్ జోనల్ కమిషనర్ అపూర్వా చౌహాన్ (ఐఏఎస్), ఎస్ఈ. ఇంజనీర్ చిన్ని రెడ్డిని జోనల్ కార్యాలయంలో కలిశారు. డివిజన్ లో కొత్త అభివృద్ధి పనులకు మంజూరు చేయాలని, అలాగే జరుగుతున్న పనులను వేగవంతం చేయాలని ఆయన కోరారు. ఈ మేరకు అధికారులు సానుకూలంగా స్పందించారు అని కార్పొరేటర్ జితేందర్ నాథ్ అన్నారు. ఈ సమావేశంలో డివిజన్ కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీ శ్రీశైలమ్ యాదవ్ కూడా పాల్గొన్నారు.

## యాంటీ నార్కోటిక్ డ్రిల్ డాగ్(శిక్షణ పొందిన కుక్క) తనిఖీలు...



**దేవరకద్ర,సెప్టెంబర్10(మన వార్త ప్రతినిధి)** వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ఆదేశాల మేరకు మదనాపురం పోలీస్ స్టేషన్ సబ్ ఇన్స్పెక్టర్ కె. శేఖర్ రెడ్డి మదనాపురం మండలంలోని వివిధ దుకాణాలలో మరియు రైల్వే స్టేషన్ లో మరియు బహిరంగ ప్రదేశాలలో తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా గంజాయి,కొకైన్,హెరాయిన్ మరియు వివిధ రకాల డ్రగ్స్ ను సంబంధించి వాటిని గుర్తించడం కొరకు యాంటీ నార్కోటిక్ డ్రిల్ డాగ్ (శిక్షణ పొందిన కుక్క) ద్వారా తనిఖీలు నిర్వహించారు.

## రాజన్న సిరిసిల్ల జిల్లా సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం జిల్లా అధ్యక్షులుగా ఎన్నిక



**గంభీరావుపేట సెప్టెంబర్ 10 మన వార్త ప్రతినిధి..** గంభీరావుపేట మండలం కొత్తపల్లి గ్రామానికి చెందిన లచ్చుల శ్రీనివాస్ గౌడ్ ను సర్వాయి పాపన్న మోకు దెబ్బ గౌడ సంఘం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు జక్కే వీరస్వామి గౌడ్ నియమించారని, శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ. జిల్లాలో గౌడ హక్కులకై సమస్యలకై నిరంతరం పోరాడుతనని గౌడు కులస్తుల ఐక్యత కోసం పోరాడుతానని నాకు ఇంత పెద్ద బాధ్యతలు నా మీద ఉంచినటువంటి రాష్ట్ర నాయకత్వానికి ధన్యవాదాలు తెలిపారు.

## తాహసిల్దార్ కార్యాలయాన్ని సందర్శించిన మెదక్ ఆర్డివొ రమాదేవి...




**నిజాంపేట సెప్టెంబర్ 10( మన వార్తా ప్రతినిధి )** నిజాంపేట మండల కేంద్రంలోని తాహసిల్దార్ కార్యాలయాన్ని బుధవారం మెదక్ ఆర్డీవో రమాదేవి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులకు యూరియా అందించే విషయంలో జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సులో ఉన్నటువంటి సమస్యలను సత్వర పరిష్కారానికి దిశగా కృషి చేయాలన్నారు. సాదా బాయినామా దరఖాస్తులను పరిశీల చేయాలని అధికారులకు సూచించారు. 100 ఏండ్ల పైబడిన ఉన్న ఓటర్ల జాబితాను మరోసారి సరి చూసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ శ్రీనివాస్,డిప్యూటీ తాహసిల్దార్ రమ్యశ్రీ,ఆర్ఐఇమాద్,సీనియర్ అసిస్టెంట్ రమేష్,జూనియర్ అసిస్టెంట్ రమేష్,తాహసిల్దార్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళా మండలి యువకుల నుండి మైనంపల్లి హనుమంత్‌కు ఘన స్వాగతం



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 10 మన వార్త :** అల్వాల్ సర్కిల్‌లోని కౌకూర్‌లో గణేశ్ శోభాయాత్ర సందర్భంగా తెలంగాణ రాష్ట్ర డైనమిక్ నాయకుడు మైనంపల్లి హనుమంత్ కి మహిళా మండలి యువకులు ఘన స్వాగతం పలికారు. తుడిమెల్ల మల్లికార్జున్ అల్వాల్ సర్కిల్ కాంగ్రెస్ సీనియర్ లీడర్ సోషల్ యాక్టివిస్ట్ మాట్లాడుతూ. తన అత్యంత బిజీ షెడ్యూల్‌లో ఉన్నప్పటికీ, యువత విజ్ఞప్తిని గౌరవించి నిజామాబాద్ నుండి ప్రత్యేకంగా వచ్చి రెండవసారి గణేశ్ శోభాయాత్రలో పాల్గొనడం మాకు అపారమైన ఆనందాన్ని కలిగించిందని యువకులు తెలిపారు. ఈ సందర్భంగా మైనంపల్లి హనుమంత్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.

## మున్నూరు కాపులు అన్ని రంగాల్లో ఎదగాలి..



**గంభీరావుపేట సెప్టెంబర్ 10 మన వార్త ప్రతినిధి** మున్నూరు కాపు హక్కుల సాధన కోసం కృషి చేస్తా. స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపులు సత్తా చాటాలి..రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం పటేల్. రాజన్న సిరిసిల్ల జిల్లాలోని గంభీరావుపేట మండలం లో మున్నూరు కాపు సభ్యత్వ నమోదు తెలంగాణ రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షుడు పుట్టం పురుషోత్తం పటేల్ ఆదేశాల మేరకు అన్ని జిల్లాల్లో సభ్యత్వ నమోదు కార్యక్రమం చేపట్టారు, ఇందులో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలానికి చెందిన రాష్ట్ర మున్నూరు కాపు ఆర్గనైజింగ్ సెక్రెటరీ కూర సురేష్ తెలంగాణలోని వంద సభ్యత్వాలు మొట్టమొదలుగా పూర్తి చేసి హైదరాబాదులోని రాష్ట్ర కార్యాలయంలో అందజేశారు, రాష్ట్ర మున్నూరు కాపు అధ్యక్షుడు మాట్లాడుతూ మొదటగా సురేష్ కు కృతజ్ఞతలు తెలిపారు, అన్ని సంఘాల తో మున్నూరు కాపులను ఏకతాటిపై తీసుకురావాలని, స్థానిక ఎన్నికల్లో మున్నూరు కాపుల సత్తా చాటాలని దానికి గాను కృషి చేయాలని తెలిపారు, మున్నూ రుకాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలని పేర్కొన్నారు. మున్నూ రుకాపు హక్కుల సాధన కోసం కృషి చేస్తానని మున్నూరు కాపులు అన్ని రంగాల్లో అభివృద్ధి చెందాలి. మండల రాష్ట్ర జనాభాలో 24 శాతం ఉన్న మున్నూరుకాపు కులస్థులు ఎలాంటి ఉపాధి అవకాశాలు లేకుండా గ్రామీణ ప్రాంతాల్లో మగ్గుతున్నారని అన్నారు. బీసీల్లో అన్ని కులాలకు కార్పొరేషన్లు పెట్టి వేల కోట్ల రూపాయల ఆర్థికసాయం చేస్తుండగా మున్నూరుకాపులకు ఆర్థికసాయం లేదని తెలిపారు. రాష్ట్రంలో 40 లక్షల జనాభా ఉన్న మున్నూరు కాపుల కోసం ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 119 నియోజకవర్గాల్లో కాపులలందరినీ ఏకతాటిపై తీసుకొస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో పురుషోత్తం పటేల్ తో పాటు, రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు బండి పద్మ పటేల్, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ కూర సురేష్, గంభీరావుపేట ఆదర్శ మున్నూరు కాపు సంఘ అధ్యక్షులు సిరిపురపు రవి, పటేల్ చత్రపతి శివాజీ మున్నూరు కాపు ప్రధాన కార్యదర్శి పల్లె శ్రీనివాస్ వేషాల చిన్న రామచంద్రం పటేల్, పొట్టి వెంకటేష్ పటేల్, కమటం శ్రీలత, పటేల్, శైలజ కుల బాంధవులు పాల్గొన్నారు

## కల్వకుర్తిలో ఘనంగా మొహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకలు




**కల్వకుర్తి. సెప్టెంబర్ 10 మనవార్త ప్రతినిధి**

**-మొహమ్మద్ ప్రవక్త జన్మదినం సందర్భంగా 5 వేల మందికి అన్నదానం...**

ఐక్యమత్యం స్నేహ నిరతికి మొహమ్మద్ ప్రవక్త నిదర్శనమని కల్వకుర్తి సీ.ఐ. నాగార్జున అన్నారు. బుధవారం మహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు వేడుకలను కల్వకుర్తి పట్టణంలోని అల్విజాన్ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణంలోని అల్విజాన్ మస్జిద్ లో ముస్లీం యువకులు ప్రత్యేకమైన ప్రార్థనలు నిర్వహించి పట్టణ ప్రధాన వీధుల గుండా భక్తిశ్రద్ధలతో భారీ ర్యాలీ కొనసాగింది. ఈ ఊరేగింపులో వేలాది మంది ముస్లీం సోదరులు పాల్గొన్నారు. అనంతరం మొహమ్మద్ ప్రవక్త పుట్టినరోజు పురస్కరించుకొని అల్విజాన్ కమిటీ లయన్స్ క్లబ్ సహకారంతో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని కల్వకుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున, మున్సిపాలిటీ మాజీ చైర్మన్లు రాచోటి శ్రీశైలం,ఎడ్మ సత్యం, లు ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా రక్తదాన శిబిరంలో ఆరోగ్యవంతంగా ఉన్న 63 మంది యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. అదేవిధంగా మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకను పురస్కరించుకొని అల్విజాన్ మస్జిద్ కమిటీ, ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమాన్ని సర్కిల్ ఇన్స్పెక్టర్ నాగార్జున ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొహమ్మద్ ప్రవక్త చూపిన శాంతి మార్గంలో పయనించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని పేర్కొన్నారు. రక్త దానం ద్వారా సమాజానికి అండగా నిలవాలని ఇలాంటి సేవా కార్యక్రమాల్లో పాలు పంచుకోవడానికి మరింత మంది ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రజా సేవా కార్యక్రమాలకు పోలీస్ శాఖ అనునిత్యం నిర్వాహకులకు తోడ్పాటునందిస్తుందని ఈ సందర్భంగా ఆయన తెలిపారు. మహమ్మద్ ప్రవక్త జన్మదిన వేడుకల సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో 5000 మందికి అన్నదానం చేసినట్లు నిర్వాహకులు తాహేర్‌అలీ,అఖిల్, మహమూద్,రఫీ,బురాన్, గౌస్,లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు మాధవరెడ్డి,కృష్ణదేవ,కల్వకుర్తి మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ షాహెద్,మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్,జిల్లా ఎస్సీ,ఎస్టీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు జిల్లెల్ల రాములు,మార్కెట్ కమిటీ డైరెక్టర్ సయ్యద్ మసూద్,కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, ఆవాస్ కమిటీ జిల్లా కన్వీనర్ సలీం,నాయకులు మక్బూల్, ఇంతియాజ్ ఖాన్,అంజద్ ఖాన్,ఖాదర్,సుభాని, తదితరులు పాల్గొన్నారు.

## రాధాకృష్ణన్ గెలుపు దేశానికి శుభసూచకం...



**–బిజెపి మండల అధ్యక్షులు రాజు...**


**చిన్న శంకరంపేట సెప్టెంబర్ 10( మన వార్తా ప్రతినిధి)** ఉపరాష్ట్రపతిగా రాధాకృష్ణన్ గెలుపు దేశానికి ఒక శుభసూచకమని బిజెపి పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అని మండల శాఖ అధ్యక్షులు పోగుల రాజు అన్నారు, చిన్న శంకరంపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ దక్షిణ భారతదేశానికి చెందిన బడుగు బలహీన వర్గానికి చెందిన వ్యక్తిని బిజెపి బలపరిచిందన్నారు భారీ మెజారిటీతో గెలిపించిందన్నారు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు ఎన్నికల సమయంలో హామీలు ఇచ్చి ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం పై ఆయన మండిపడ్డారు ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి దశరథం బిజెపి మహిళా మోర్చా మండల అధ్యక్షురాలు మంజుల, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు శివశంకర్, శ్రీనివాస్, రాంప్రసాద్, రాజేష్, మహేష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు,

## ఘనంగా చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు...



**నిజాంపేట సెప్టెంబర్ 10( మన వార్తా ప్రతినిధి)** నిజాంపేట మండల కేంద్రంలో బుధవారం రజక కులస్తుల ఆధ్వర్యంలో చిట్యాల చాకలి ఐలమ్మ 48వ వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రజక కుల సంఘం అధ్యక్షులు శివకుమార్ మాట్లాడుతూ భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడిన తెలంగాణ వీరనారి చాకలి ఐలమ్మని ఆమె విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ప్రతిష్టించాలని ప్రభుత్వాన్ని కోరారు. అలాగే నందిగామ గ్రామంలో రజక కులస్తులు ఐలమ్మ చిత్రపటానికి పూలమాలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో రజక సంఘం సభ్యులు మామిడాల వెంకట్, మామిడాల లింగం, బాలయ్య,దుబ్బారాజయ్య, పర్శరాములు,రమేష్, పర్శరాములు,లక్ష్మి, రాజవ్వ, తీర్మాలయ్య,శ్రీనివాస్, రామకృష్ణ, నందిగామ అధ్యక్షులు సాంగు దుర్గయ్య, ఉపాధ్యక్షులు పాపయ్య గారి ఎల్లయ్య,నర్సింలు, పరుశురాములు,రవి, నాగరాజు,స్వామి, పరశురాములు,ఎల్లవ్వ,రజక సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## అల్వాల్ కేసులో తీర్పు ..నిందితుడికి 3 ఏళ్ల జైలు శిక్ష...



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా, సెప్టెంబర్ 10 మన వార్త** :అల్వాల్ పోలీస్ స్టేషన్ పరిధిలో 2016లో నమోదుట్కన మైనర్ బాలిక మర్యాద దెబ్బతీయడం కేసులో ప్రత్యేక POCSO కోర్టు నిందితుడికి కఠిన శిక్ష విధించింది. కోర్టు తీర్పు ప్రకారం, నిందితుడు 3 సంవత్సరాల జైలు శిక్షతో పాటు రూ. 10,000 జరిమానా విధించబడ్డాడు. అదేవిధంగా బాధితురాలికి రూ. 20,000 పరిహారం చెల్లించాలని ఆదేశించింది. నిందితుడి వివరాలు దండుగుల విజయ్‌కుమార్ విజయ్ (27)తండ్రి పేరు దండుగుల మల్లేశ్ హస్మత్‌పేట్, బాలానగర్ మండలం, ఆర్.ఆర్. జిల్లా కేసు నేపథ్యం అల్వాల్ పోలీస్ స్టేషన్‌లో క్రైం నం. 125/2016 కింద IPC సెక్షన్ 354A(1)(i) మరియు POCSO చట్టం 2012 సెక్షన్ 8 ప్రకారం కేసు నమోదు అయ్యింది. విచారణలో భాగంగా, పోలీసులు 2016 మార్చి 22న నిందితుడిని అరెస్ట్ చేసి కోర్టులో హాజరుపరిచారు. అనంతరం పూర్తి దర్యాప్తు జరిపి చార్జ్‌షీట్ దాఖలు చేశారు. కోర్టు తీర్పు మెడ్చల్ ప్రత్యేక POCSO కోర్టు న్యాయమూర్తి ఎన్. అమరవతి విచారణ అనంతరం నిందితుడిని దోషిగా తేలుస్తూ ఈ శిక్షను ప్రకటించారు. దర్యాప్తు బృందం ఎస్‌ఐ కె. సురేశ్ కుమార్ హెచ్‌సి-2881 పి. ఉప చారి. విజయ్ రెడ్డి. ఎస్ హెచ్ ఓ , అల్వాల్ పి.ఎస్. ఎ. ప్రశాంత్ ఈ తీర్పుతో బాధితురాలికి న్యాయం దక్కిందని, ఇలాంటి కేసుల్లో బాధితులకు రక్షణ కల్పించేందుకు పోలీసులు కట్టుబడి ఉన్నారని అల్వాల్ పోలీసులు పేర్కొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఐలమ్మ వర్ధంతి

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 10 (మన వార్తా ప్రతినిధి )** భద్రాద్రి కొత్తగూడెంతెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో అమర సాహసంతో పోరాడిన వీరవనిత చాకలి ఐలమ్మ మహిళా శక్తికి ప్రతీకగా నిలిచారని జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కురిమెల్లశంకర్అన్నారు. ఆధ్వర్యంలో బుధవారం బాబు క్యాంప్ బీసీ కార్యాలయంలో చాకలి ఐలమ్మ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్ట్ మీడియా యూనియన్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కురిమెల్ల శంకర్, ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాస్. మాట్లాడుతూభూమి,భుక్తి కోసం చరిత్ర సృష్టించిన చాకలి ఐలమ్మ పోరాటపటిమ నేటికీ స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. అణగారిన వర్గాల హక్కుల కోసం ఆమె చేసిన త్యాగం అమూల్యం. సమాజంలోని ప్రతి ఒక్కరూ ఆమె ఆశయాలను స్మరించుకోవాలని, ముఖ్యంగా యువత, మహిళలు ఆమె పోరాట స్ఫూర్తిని అనుసరించి సమాజ అభివృద్ధికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. చాకలి ఐలమ్మ చూపిన దారి స్త్రీ సాధికారతకు, సామాజిక సమానత్వానికి మార్గదర్శకమని ఆయన తెలిపారు. ఆమె జీవితం నుంచి తీసుకునే స్ఫూర్తి నేటి తరాలకు మానవ విలువలు, సామాజిక న్యాయం, ధైర్యసాహసాల పాఠం నేర్పుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలోమున్నాభాయ్, నరేందర్, దుర్గాప్రసాద్, ముత్యాల ప్రభాకర్, అన్నందాసు రాజు తదితరులు పాల్గొన్నారు



## వడియారంలో చాకలి ఐలమ్మ వర్ధంతి...



**చేగుంట సెప్టెంబర్ 10 ( మన వార్తా ప్రతినిధి)**

చేగుంట మండలంలోని వడియారం గ్రామంలో రజక సంఘం ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి నిర్వహించారు. తెలంగాణ తొలి భూపోరాట వీరవనిత నిజాం రజాకార్ల అరాచకాలకు నిరంకుశత్వానికి బానిసత్వానికి ఎదురొడ్డి నిలిచిన ఉద్యమ కాగడా చాకలి ఐలమ్మ అని వడియారం రజక సంఘం నాయకులు అన్నారు. బుధవారం చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి సందర్భంగా గ్రామంలోని విగ్రహానికి గ్రామస్థులతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ నాయకుడు వెంకట్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ చరిత్రలో చిట్యాల ఐలమ్మ పాత్ర వెలకట్టలేనిదన్నారు. బడుగు జీవుల అస్థిత్వాన్ని పరిరక్షించడానికి సమానత్వం కోసం పోరాడిన వీరనారి చాకలి ఐలమ్మ అని కొనియాడారు ఈ కార్యక్రమంలో రజక సంఘం నాయకులు నర్సయ్య,అంజయ్య,లింగం,బాలేశ్,రామస్వామితో పాటు గ్రామస్థులు వెంకట్ గౌడ్ ,కృష్ణ, నాగరాజు తదితరులున్నారు.

## చాకలి ఐలమ్మ 40వ వర్ధంతి వేడుకలు...



**జమ్మికుంట, సెప్టెంబర్ 10( మన వార్త ప్రతినిధి):** జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్వర్యంలో చాకలి ఐలమ్మ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. చాకలి ఐలమ్మ 40 వ వర్ధంతి సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం హుజరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జీ ఇంగిలే రామారావు అధ్వర్యంలో జమ్మికుంట లోని ఇందిరానగర్ లోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా రామారావు మాట్లాడుతూ వరంగల్‌జిల్లా రాయపర్తి మండలం క్రిష్ణాపురం గ్రామంలో జన్మించిన చాకలి ఐలమ్మ బాల్యవివాహం చేసుకున్నారని తెలిపారు. దేశ్ముక్, రజాకారుల అరాచకాలపై ఎదురు తిరిగి పోరాడారు. భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం వీరోచితంగా పోరాడి తెలంగాణ ప్రజల తెగువ పోరాట స్ఫూర్తిని ప్రపంచానికి చాటి చెప్పిన నిప్పు కనిక, మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన ధీర వనిత అని కొనియాడారు. ఐలమ్మ ఆశయ సాధన కోసం మనమంతా కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాకేష్, సలీం, అశోక్, వెంకటేష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

### పంటలకు సరిపడా యూరియాను అందించండి- సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి




**కల్వకుర్తి సెప్టెంబర్ 10 మన వార్తా ప్రతినిధి** రైతులకు సరైన సమయంలో యూరియా అందక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని సర్పంచుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి అన్నారు. మంగళవారం రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో జిల్లా వ్యవసాయ అధికారిని ఉష ని కలిసి యూరియా అందక రైతులు పడుతున్న ఇబ్బందులను వివరించినట్లు తెలిపారు. కడ్తాల్, ఆమనగల్, తలకొండపల్లి, మాడ్గుల్ మండలాలలో రైతులకు సరిపడా యూరియా అందకపోవడంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తద్వారా పంటలను నష్టపోయే పరిస్థితులు తలెత్తుతాయని, వెంటనే రైతులకు వీలైనంత తొందరగా యూరియా అందజేయాలని కోరుతూ వినతి పత్రం అందజేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా లక్ష్మీ నర్సింహ్మా రెడ్డి మాట్లాడుతూ రైతులు వ్యవసాయ పనులను, పాడి పశువులను వదిలి యూరియా సెంటర్ల దగ్గర రోజుల తరబడి యూరియా కోసం ఎదురు చూస్తున్నప్పటికిని, రైతులకు మేలు జరిగే చర్యలు చేపట్టకపోవడం బాధాకరమని అన్నారు. రైతులకు సరైన సమయంలో యూరియా అందకపోవడంతో పంట దిగుబడి రాదని, తద్వారా వ్యవసాయ పెట్టుబడులు కూడా వచ్చే పరిస్థితులు ఉండవని స్పష్టం చేశారు. రైతులు రోజు మొత్తం యూరియా సెంటర్ల దగ్గర పడిగాపులు కాస్తే ఒకటి, రెండు యూరియా బస్తాలు మాత్రమే దొరకడంతో రైతులు తీవ్ర మనోవేదనకు గురవుతున్నారని తెలిపారు. ఇట్టి విషయంలో రైతులకు సరిపడా యూరియాను వెంటనే అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మక్తమాదారం మాజీ సర్పంచ్ సాయిలు, కడ్తాల్ బీసీ మండల అధ్యక్షులు పిప్పళ్ళ వెంకటేష్, గూద పర్వత్ కుమార్ యాదవ్,జంబుల అభిషేక్ రెడ్డి,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## మతిస్థిపం లేని మహిళా మృతి



**గంభీరావుపేట సెప్టెంబర్ 10 మన వార్త ప్రతినిధి** మృతురాలు మారబోయిన మల్లవ్వ దేవయ్య 68ఎతీం సంవత్సరాలు గ్రామం గంభీరావుపేట గత కొంతకాలంగా మానసిక పరిస్థితి సరిగా లేకపోవడం వలన కరీంనగర్ ప్రశాంతి హాస్పిటల్ నందు చికిత్స చేయించుకుంటుంది. తేదీ 09.09.2025 సాయంత్రం సమయంలో ఇంటి నుండి బయటకు పోయింది రాత్రి 8:00 గంటలైనా ఇంటికి తిరిగి రాలేదు. కుటుంబ సభ్యులు చుట్టుపక్కల వెతికిన దొరకలేదు రాత్రి మా ఇంటికి పక్కన నమాజ్ చెరువు నీటిలో చనిపోయి తేలుతూ కనిపించింది అని ఫిర్యాదు కొడుకు తెలపగా ఫిర్యాది అందరూ కలిసి మృతురాలినీ బయటకు తెచ్చినారు. పిర్యాది తల్లి మానసిక పరిస్థితి సరిగా లేక చెరువు నీటిలో పడి ఊపిరి ఆడక చనిపోయినది,తన తల్లి మరణం పై ఎటువంటి అనుమానం లేదు అని మృతురాలు కొడుకు మారబోయిన సాయిలు దేవయ్య,40 ఫిర్యాదు చేసినారు. ఇట్టి విషయంపై కేసు నమోదు చేయనైనది అని అనిల్ కుమార్ ఎస్సై గంభీరావుపేట ఒక ప్రకటనలో తెలిపారు.

## కేసీఆర్ రావాలి.. కారే కావాలి...




**–కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి బిఆర్ఎస్ లోకి తరలివస్తున్న నాయకులు...**

**స్థానిక ఎన్నికల పై సర్వేలు..90 శాతం సీట్లు బిఆర్ఎస్ వే.**

తెలంగాణ కాంగ్రెస్ పార్టీ పని అయిపోయిందని సంకేతాలు స్పష్టంగా కనిపిస్తున్నాయి. పోయిన వారం జరిగిన వినాయకుడి నిమజ్జన ఊరేగింపులలో రాష్ట్ర ప్రజలందరూ కెసిఆర్ మళ్ళీ రావాలి అనే పాటలు పెట్టి మరి సంబరాలు జరుపుకున్నారు. అయితే , క్షేత్రస్థాయిలో పరిస్థితి చూస్తే బిఆర్ఎస్ గ్రాఫ్ రోజురోజుకు పెరుగుతూ వస్తుంది. కాంగ్రెస్ పాలనతో ప్రజలు పూర్తిగా విసిగిపోయారనే టాక్ గ్రౌండ్ లో గట్టిగా వినిపిస్తుంది. కెసిఆర్ ఉన్నప్పుడే బాగుండేది అని పల్లె ప్రజానీకం తెలంగాణ రైతులు మాట్లాడుకుంటున్నారు. ముఖ్యంగా రైతులు నీరు లేక యూరియా దొరక్క 10 ఏండ్ల కెసిఆర్ పాలనను గుర్తు చేసుకుంటున్నారు. మార్పు కోసం కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి మోసపోయామనే భావనలో మెజారిటీ ప్రజలు ఉన్నారు. యూట్యూబ్ ఛానల్ వీడియోలలో రేవంత్ రెడ్డి పై తిట్ల పురాణంతో రెచ్చిపోతున్నారు. ఇప్పటికిప్పుడు స్థానిక సంస్థల ఎన్నికలు పడితే 100 కు 90 శాతం సీట్లు బిఆర్ఎస్ గెలిచే అవకాశం ఉందని సర్వేలు కూడా చెబుతున్నాయి. బిఆర్ఎస్ టికెట్ దొరుకుతే చాలు స్థానిక ఎన్నికలలో గెలవడం పక్కా అని అభ్యర్థులు సైతం భావిస్తున్నారు. కాంగ్రెస్ బిజెపి పార్టీల నుండి బిఆర్ఎస్ లోకి భారీగా నాయకులు కార్యకర్తలు తరలిరావడంతో బిఆర్ఎస్ లో చేరికల పర్వం జోరు అందుకుంది. హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలోను బిఆర్ఎస్ దే పై చేయి అని ఇప్పటికే పలు సర్వేలు స్పష్టం చేస్తున్నాయి. మొత్తానికి సారే రావాలి..కరే

# అక్రమంగా తరలిస్తున్న బియ్యం లారీ పట్టివేత




**జహీరాబాద్, సెప్టెంబర్ 10 (మన వార్త):** ఎలాంటి రశీదులు లేకుండా అక్రమంగా తరలిస్తున్న బియ్యం లారీని పట్టుకున్నట్లు చిరాగ్ పల్లి ఎస్ఐ కె రాజేందర్ రెడ్డి తెలిపారు. జహీరాబాద్ నియోజకవర్గం చిరాగ్ పల్లి పోలీస్ స్టేషన్ పరిది మాడిగి శివారు ఆర్టీఏ చెక్ పోస్ట్ వద్ద అక్రమంగా తరలిస్తున్న జిజె 37 టి 9543 నంబరు గల బియ్యం లారీ ని తనిఖీ చేసి పట్టుకున్నట్లు ఎస్ఐ పేర్కొన్నారు. నిందితులు చెవ్వ భాస్కర్, రమేష్ ఖజారియ లను అదుపులోకి తీసుకున్నారు. సివిల్ సప్లై అధికారులతో కలిసి పట్టుకున్న ఈ లారీలో 9 లక్షల 95 వేల 8 వందల 40 రూపాయల విలువ గల రేషన్ బియ్యాన్ని గుర్తించినట్లు తెలిపారు. ఇక్కడ తక్కువ ధరకు కొని, ఇతర రాష్ట్రాల్లో ఎక్కువ ధరకు అమ్ముతూ అక్రమ వ్యాపారం చేస్తున్నారన్నారు. లారీ, బియ్యం స్వాదీనం చేసుకుని నిందితులపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ వివరించారు.

# తెలంగాణ ప్రజానీకానికి స్ఫూర్తి చాకలి ఐలమ్మ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సెప్టెంబర్ 10( మనవార్త ప్రతినిధి)** తెలంగాణ సాయుధ పోరాట యోధురాలు భూమికోసం భుక్తి కోసం వెట్టిచాకిరి విముక్తి కోసం పోరాడి యావత్ తెలంగాణ ప్రజానీకానికి స్ఫూర్తి దాతగా నిలిచిన వీర వనిత చాకలి ఐలమ్మ వర్ధంతి సభను కొత్తగూడెం కూలీ లైన్లో పాత బస్ డిపో సెంటర్ ఇంద్రాల దుర్గయ్య ఇంటి ఆవరణలో ఘనంగా నిర్వహించారు చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలతో పుష్పగుచ్చాలతో తెలంగాణ రజక జనసేవ సంఘం నాయకులు వివిధ పార్టీల నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు చాకలి ఐలమ్మ పోరాటపటిమను కొనియాడారు చాకలి ఐలమ్మ త్యాగానికి గుర్తుగా కొత్తగూడెంలో ఐలమ్మ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని కొత్తగూడెంలో మోడ్రన్ ధోబిఘాట్ ను ఏర్పాటు చేయాలని ఐలమ్మ స్మారక భవన్ నిర్మించాలని తీర్మానం చేశారు ఈ కార్యక్రమంలో తెలంగాణ రజక జనసేవ సంఘం రాష్ట్ర నాయకులు ఇంద్రాల దుర్గయ్య, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ సౌత్ సెంట్రల్ రైల్వే బోర్డు మెంబర్ వై శ్రీనివాస్ రెడ్డి, సిపిఐ నాయకులు మాజీ కౌన్సిలర్ భత్తుల సురేష్, లగడపాటి రమేష్, చల్లా భాస్కర్, రవీందర్, చల్లా భాస్కర్, కత్తెర రవీందర్, ఏం బుచ్చి రాములు, మరియు రజక జనసేవ సంఘం కొత్తగూడెం అధ్యక్ష కార్యదర్శులు రాచర్ల వెంకటయ్య, ఇంద్రాల మురళి, ఆఫీస్ సెక్రటరీ గూడెపు కృష్ణ, కోశాధికారి గడ్డం వీరస్వామి, వైస్ ప్రెసిడెంట్ మంచినీళ్ల భిక్షం, జాయింట్ సెక్రెటరీ కోలిపాక గణేష్, ఆర్గనైజర్ లింగం రవి, గొల్లపల్లి భద్రయ్య, గణేష్, గూడెపు మోకాయ్య, ఇంద్రాల సత్యనారాయణ, రాయమల్లు, మాచర్ల శంకర్, యూత్ సెక్రటరీ ఇంద్రాలా శ్రీధర్, గంపల రవి, సట్ల శేఖర్, బి సాయిలు, కంచర్ల కనకయ్య, ఉపేందర్, ఇంద్రాల భాగ్యలక్ష్మి, ముఖ్య సలహాదారు రాజ కొమురయ్య, కొలిపార విజయలక్ష్మి, సరోజ, రాధా, తదితరులు పాల్గొన్నారు

# పత్తి పంటలో అంతర పంటగా గంజాయి సాగు




**–లక్ష డెబ్బై వేల విలువ చేసే 17 గంజాయి మొక్కల స్వాధీనం...**

**జహీరాబాద్, సెప్టెంబర్ 10 (మన వార్త):** పత్తి పంటలో అంతర్ పంటగా గంజాయి సాగు చేస్తున్న నిధితులను అరెస్టు చేసి జైలుకు తరలించినట్లు హద్నూరు ఎస్ఐ సుజిత్ ఓ ప్రకటనలో తెలిపారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గం న్యాల్కల్ మండల పరిధి చాల్కి గ్రామంలో ఈ సంఘటన చోటు చేసుకుంది. హద్నూరు ఎస్సై సుజిత్, సంగారెడ్డి క్లూస్ టీం హెడ్ కానిస్టేబుల్ చిట్టిబాబు తెలిపిన వివరాల ప్రకారం.. చాల్కి గ్రామానికి చెందిన ఉప్పరి గుండప్ప (75) గత కొంతకాలంగా తన వ్యవసాయ పొలంలోని పత్తిపంట సాగులో అంతర పంటగా గంజాయి సాగు చేస్తుండేవాడు. నమ్మదగిన సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం స్థానిక హద్నూరు ఎస్సై సుజిత్, సంగారెడ్డి క్లూస్ టీం పోలీస్ సిబ్బంది, వ్యవసాయ, గ్రామ పంచాయతీ అధికారులతో కలిసి ఆకస్మిక దాడులు చేశారు. సాగులో ఉన్న పత్తి పంటను నిశితంగా పరిశీలించగా దాదాపు 1 లక్ష 70 వేల రూపాయల విలువచేసే 17 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకున్నారు. పంట పొలంలో సాయంత్రం నుండి అర్ధరాత్రి వరకు బ్యాటరీల వెలుగుల మధ్య నిశితంగా క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. దాడులు చేసిన వారిలో స్థానిక పోలీస్ కానిస్టేబుళ్లు రవి, రాజశేఖర్, మోహన్, పంచాయతీ కార్యదర్శులు రవికుమార్, ధనరాజ్, ఏఈఓ సాయి కిరణ్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

# రైతులు అధైర్యపడవద్దు..



**– సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత...**

**జమ్మికుంట, సెప్టెంబర్ 10( మన వార్త ప్రతినిధి):** యూరియా బస్తాలను దశలవారీగా మండలంలోని సొసైటీ కి అందించడం జరుగుతుందని రైతులు అధైర్యపడవద్దని సహాయ వ్యవసాయ సంచాలకులు సునీత తెలిపారు.జమ్మికుంట మండలంలో నీ మన గ్రోమోర్ ఎరువుల కేంద్రాన్ని సహాయ వ్యవసాయ సంచాలకులు హుజురాబాద్ గుండా సునీత బుధవారం సందర్శించి యూరియా అమ్మకాల సరళని సమీక్షించారు. యూరియా బస్తాలను దశలవారీగా మండలంలోని సహకార సంఘం కు అందించడం జరుగుతుందని రైతులు అధైర్యపడవద్దని తెలిపారు. మన గ్రోమోర్ ఎరువుల దుకాణం లో వేచి ఉన్న రైతులకు యూరియా అధిక మోతాదులో వాడడం వల్ల వచ్చే దుష్పరిణామాలను వివరిస్తూ నానో యూరియా వైపు మొగ్గు చూపాలని కోరారు.మండల వ్యవసాయ అధికారి షేక్ ఖాదర్ హుస్సేన్, వ్యవసాయ విస్తారని అధికారి రాజేష్ అచ్చుత్ పాల్గొన్నారు.

# పారదర్శకంగా జిపివోల కౌన్సిలింగ్




**–123 క్లస్టర్లకు 125 మంది జిపివోల కేటాయింపు...**

**హనుమకొండ, సెప్టెంబర్ 10(మనవార్త ప్రతినిధి):** హనుమకొండ జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో గ్రామపంచాయతీ పాలన ఆఫీసర్లు జిపివోలు క్లస్టర్లకు కేటాయింపు ప్రక్రియను బుధవారం జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు అధికారులు పారదర్శకంగా నిర్వహించారు.హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో జిల్లాలోని 123 క్లస్టర్లకు జిపిఓల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ తో అధికారులు చేపట్టారు.జిపివో పరీక్ష128 మంది రాసి ఉత్తీర్ణులు కాగా వారికి క్లస్టర్ కేటాయింపు ప్రక్రియను కలెక్టరేట్ లో నిర్వహించారు.123 క్లస్టర్లకు గాను 125 మంది జిపివో లను కౌన్సిలింగ్ ద్వారా కేటాయించారు. ఈ కౌన్సిలింగ్ ప్రక్రియ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జిల్లా రెవెన్యూ అధికారి వై వి గణేష్ ఆధ్వర్యంలో సాగింది.128 మందిలో ముగ్గురు విముఖత చూపించగా125 మంది జిపివోలు కౌన్సిలింగ్ కు హాజరయ్యారు.123 క్లస్టర్లకు కౌన్సిలింగ్ ద్వారా కేటాయించబడిన జిపివోలు కౌన్సిలింగ్ నిర్వహణ,కేటాయింపు చేయడం పట్ల ఆనందం వ్యక్తం చేశారు.ఈ కౌన్సిలింగ్ ప్రక్రియలో డిఆర్ఓ వైవి గణేష్ తో పాటు కలెక్టరేట్ పరిపాలన అధికారి గౌరీ శంకర్,కార్యాలయ సూపరింటెండెంట్ లు నాగరాజు, ప్రవీణ్ కుమార్,ఇతర అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# చాకలి ఐలమ్మ కు బీసీ సంక్షేమ సంఘం నివాళి



**కరీంనగర్, సెప్టెంబర్ 10( మన వార్త ప్రతినిధి):** చాకలి ఐలమ్మ కు బీసీ సంక్షేమ సంఘం నాయకులు నివాళులు అర్పించారు.తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు చాకలి ఐలమ్మ కు బీసీ సంఘం ఆధ్వర్యంలో పూల మాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నారోజు రాకేష్ చారి లు మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం బీసీ మహిళా అయిన ఐలమ్మ పోరాటం వెలకట్ట లేనిదని అన్నారు.సరైన అక్షరాస్యత లేని సమయంలో కూడా ఒక మహిళా నైజాం సైన్యానికి భయపడకుండా వీరోచితంగా పోరాటం చేసిందని తెలిపారు.ఈ నాటి యువతి యువకులు ఐలమ్మ పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు.

# ప్రాథమిక స్థాయి ఉత్తమ ఉపాధ్యాయులకు ఘన సన్మానం..



**జమ్మికుంట, సెప్టెంబర్ 10( మన వార్త ప్రతినిధి):** జిల్లా పరిషత్ ఉన్నత వావిలాలలో జరిగిన రెండవ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం లో ఉపాధ్యాయుల కు శిక్షణ ఇచ్చారు. భోజన విరామ సమయంలో జమ్మికుంట మండల స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయులుగా నిలిచిన 6 గురు ప్రైమరీ టీచర్స్ ను, ఏస్. జి.టి ఫోరం తరపున సీనియర్ ఎస్ జి టి ఉపాధ్యాయులు గుడిమిల్ల బలరాం అవార్డు పొందిన వారిని అభినందిస్తూ, ఘనంగా సన్మానించారు. ఈ సమావేశం లో మండల విద్యాధి కారిణి హేమలత మాట్లాడుతూ ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎన్ని కైన ఈ అరుగురి పై ఇంకా బాధ్యత పెరిగిందని,వీరు ఇంకా మంచి సేవలు అందించి జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో అవార్డులు అందుకోవాలని కోరారు. కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు ఎన్. వేణుగోపాల్ మాట్లాడు తూ ఈ రెండవ సమావేశం మా వావిలాల లో నిర్వహించడం శుభ పరిణామమని, ఇక్కడ అన్ని సౌకర్యాలు కల్పిస్తామని తెలియజేశారు.సీనియర్ ఎస్ జీ టి ఉపాధ్యాయులు బలరాం మాట్లాడుతూ ప్రతి ప్రాథమిక పాఠశాలకు పిఎస్ఎచ్ఎం పోస్ట్ ను, ప్రతి ప్రాథమిక ఉపాధ్యాయునికి ఎమ్ఎల్ సి ఓటు హక్కును సాధించు కొనుటకు పోరు బాట పట్టాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా అవార్డు తీసుకున్నా ప్రైమరీ టీచర్స్ వారిని గుర్తించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మంతెన హేమలత , కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు వేణుగోపాల్, ఎస్ జీ టి ఫోరం సీనియర్ఉపాధ్యాయులు గుడిమిల్ల బలరాం, ఆర్పీలు ఎండి. రజాక్ పాషా, నాగరాజు, టి హరీష్, బి రాహుల్, అవార్డు గ్రహీతలు అంజనీప్రసాద్, ,బి. స్వప్న, ,డి.రవీందర్, పి.ప్రవీణ, జి.రజిత, బి.సారంగం ఇతర ఉపాధ్యాయులు మరియు సి ఆర్ పి లు పాల్గొన్నారు.

# హసన్ పర్తి ఎమ్మార్వో ఆఫీస్ లో కంప్యూటర్ ఆపరేటర్ ఎవరు..!



**– డ్రైవరా లేక కంప్యూటర్ ఆపరేటరా తెలియక సతమతమవుతున్న ప్రజలు...**

**– ఇక్కడ అధికారుల కంటే ప్రైవేట్ వ్యక్తులే ఎక్కువ...**

**తెలంగాణస్టేట్ బ్యూరో, భాస్కర్ చారి, సెప్టెంబర్ 10, మనవార్త.** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం ఎమ్మార్వో కార్యాలయంలో కంప్యూటర్ ఆపరేటర్ విధులు నిర్వర్తించడానికి అధికారులు లేక ఏకంగా ఎమ్మార్వో డ్రైవర్ నే కంప్యూటర్ ఆపరేటర్ గా నిబంధనలకు విరుద్ధంగా నియమించుకున్న ఎమ్మార్వో. ఇక ఈ కార్యాలయంలో ఎమ్మార్వో, ఆర్ఐ ల వద్ద జూనియర్ అసిస్టెంట్ల మాటున ప్రైవేటు వ్యక్తులే ఎక్కువ. లక్షల్లో జీతాలు అయినా సరిపోవని లంచాలకు అలవాటు పడిన అధికారులు. ప్రజల సమస్యలపై నిర్లక్ష్యం వహిస్తూ ఎమ్మార్వో తన డ్రైవర్ నే కంప్యూటర్ ఆపరేటర్ గా నియమించుకోవడంపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్న స్థానిక ప్రజలు. ఆదాయ, కులం సర్టిఫికెట్లకు కూడా ముడుపులు తీసుకుంటున్నారంటే ఈ కార్యాలయంలో ఏ రేంజ్ లో అవినీతి జరుగుతుందో ఊహించుకోవచ్చు. పహానిలకు కూడా ముడుపులు తీసుకుని జారీ చేస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ మధ్యనే నాలా పరిమిషన్కు ఎకరాకి లక్ష రూపాయలు డిమాండ్ చేసిన బాగోతం అందరికీ తెలిసిందే. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన



డబ్బులనే లక్షల్లో జీతాలుగా తీసుకుంటూ ప్రజల సమస్యలను గాలికి వదిలేసి ఇష్ట రాజ్యాంగ వ్యవహరించడంపై ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ప్రజల సమస్యలను తీర్చడంలో ముందు ఉండాల్సిన ఎమ్మార్వో, ఈ కార్యాలయంలో అధికారుల కంటే ప్రైవేట్ వ్యక్తులని ఎక్కువగా నియమించుకొని వారి మాటున పెద్ద మొత్తంలో ముడుపులు అందుకుంటున్నారని విమర్శిస్తున్న ప్రజలు. నెలల కొద్దీ అప్లికేషన్లను పెండింగ్లో పెట్టి ప్రజలను నానా రకాలుగా ఇబ్బందులకు గురి చేస్తున్నారంటూ ఎమ్మార్వో పై దుమ్మెత్తిపోస్తున్న చుట్టుపక్క గ్రామాల ప్రజలు. ఎమ్మార్వో ఇప్పటికైనా నిర్లక్ష్య వైఖరిని వీడి మా సమస్యలను త్వరగా పరిష్కరించాలని, లేనిచో ఎమ్మార్వో బాగోతం, కంప్యూటర్ ఆపరేటర్ బాగోతం, రెవెన్యూ మినిస్టర్ వద్దకు తీసుకెళ్తామని హెచ్చరిస్తున్న స్థానిక ప్రజలు.

# పేద మధ్య తరగతి ప్రజలకు నాణ్యమైన,మెరుగైన వైద్య సేవలు అందించాలి




**హనుమకొండ సెప్టెంబర్ 10(మనవార్త ప్రతినిధి):** రాష్ట్రంలో అతిపెద్ద రెండో నగరమైన వరంగల్,హనుమకొండ,కాజీపేట లో అత్యాధునిక సౌకర్యాలతో మెరుగైన వైద్య సదుపాయాలు ఏర్పాటు జరుగుతున్నాయని వరంగల్ పశ్చిమ నియోజకవర్గ శాసన సభ్యులు నాయిని రాజేందర్ రెడ్డి పేర్కొన్నారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గ పరిధిలోని ములుగు రోడ్డు వద్ద నూతనంగా నిర్మించిన రెనోవా బన్ను క్యాన్సర్ దవాఖానను ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,నగర మేయర్ గుండు సుధారాణి,ఎమ్మెల్యే కుమార్తె డాక్టర్ గోదా విష్ణు వర్ధన్,రెడ్ క్రాస్ రాష్ట్ర పాలక మండలి సభ్యులు ఇ వి శ్రీనివాస్ రావు ముఖ్య అతిథులుగా హాజరై హాస్పిటల్ ప్రారంభించారు.నూతన మెడికల్ విధానంతో వస్తున్న రెనోవా బన్ను యాజమాన్యం పేద మధ్య తరగతి ప్రజలకు అందుబాటులో వైద్య సేవలను అందించేందుకు ముందుకు రావాలని ఎమ్మెల్యే నాయిని పిలుపునిచ్చారు.వైద్య రంగంలో ప్రభుత్వ ఆలోచన,ప్రైవేటు ఆసుపత్రుల ఆలోచన ఒక్కటే అని అందుబాటు మెరుగైన వైద్య సేవలను అందించడమే అని పేర్కొన్నారు.డాక్టర్ నాయిని గోదా మాట్లాడుతూ.మన ప్రాంత యువ వైద్యులను భాగస్వామ్యం చేస్తూ దవాఖాన ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందన్నారు.నేను వైద్య వృత్తిలో ఉన్న తరుణంలో మెరుగైన సాంకేతికతను తీసుకువరావడం గొప్ప పరిణామం అన్నారు.ప్రారంభ దశలోనే పేద ప్రజలకు వరప్రదాయినిగా నిలిచి ఆరోగ్య శ్రీ సేవలు అందుబాటులో ఉండటం పేద ప్రజలకు మేలు చేస్తుందని తెలిపారు.హనుమకొండ నగరంలో ఇప్పటికే ప్రభుత్వం ఘనీయమైన అభివృద్ధి చేస్తూన్నప్పటికీ కార్పొరేట్ ఆసుపత్రుల అభివృద్ధి చెందడం స్థానికంగా హైదరాబాదు తరహా వైద్య సేవలు ప్రజలకు అందుబాటులోకి వస్తాయన్నారు.వరంగల్ నగరంలో క్యాన్సర్ వ్యాధికి నూతన వైద్య పరికరాలతో అందుబాటులో రావడం ద్వారా రోగులకు మరింత చేరువ అవుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ చైర్మన్,డైరెక్టర్ లు,వైద్యులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# క్యూరియాసిటీ పెంచుతున్న 'తెలుసు కదా'




టాలీవుడ్ యంగ్ హీరో సిద్దు జొన్నలగడ్డ ఇటీవల 'జాక్' సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చాడు. కానీ ఈ మూవీ బాక్సాఫీసు వద్ద హిట్ అందుకోలేకపోయింది. అయినప్పటికీ హిట్ ఫ్లాప్ అని ఆలోచించకుండా సిద్దు జొన్నలగడ్డ వరుస సినిమాలు అనౌన్స్ చేస్తున్నాడు. ప్రస్తుతం సిద్దు జొన్నలగడ్డ, శ్రీనిధి శెట్టి, రాశిఖన్నా ప్రధాన పాత్రలో నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'తెలుసు కదా'. వైవా హర్ష కీలక పాత్రలో కనిపించబోతున్నాడు. రొమాంటిక్ కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతున్న ఈ చిత్రానికి నీరజ కోన దర్శకత్వం వహిస్తున్నారు. ఈ మూవీని పీపుల్ మీడియా బ్యానర్‌పై టీజీ విశ్వ ప్రసాద్, టీజీ కృతి ప్రసాద్ నిర్మిస్తున్నారు. తమన్ సంగీతం అందిస్తున్నారు. ఇప్పటికే ఈ సినిమా నుంచి రిలీజ్ అయిన సాంగ్స్, పోస్టర్స్ మంచి రెస్పాన్స్‌ను దక్కించుకున్నాయి. అక్టోబర్ 17న థియేటర్స్‌లోకి రాబోతున్న ఈ సినిమాకు సంబంధించిన వరుస అప్డేట్స్ రిలీజ్ చేస్తున్నారు మూవీ మేకర్స్. తాజాగా, 'తెలుసు కదా' చిత్రబృందం ఈ చిత్రానికి సంబంధించిన అప్డేట్ రాబోతున్నట్లు ట్విట్టర్ ద్వారా ప్రకటించారు. ఈ సినిమా టీజర్ సెప్టెంబర్ 11న ఉదయం 11:11 గంటలకు విడుదల కాబోతున్నట్లు తెలిపారు. అంతేకాకుండా సిద్దు జొన్నలగడ్డ దూరంగా ఉండగా.. రాశి ఖన్నా, శ్రీనిధి శెట్టి ముగ్గురు బాల్కనీలో నిల్చొని సరదాగా మాట్లాడుకుంటున్న పోస్టర్ షేర్ చేసి క్యూరియాసిటీ పెంచారు. ఈ పోస్ట్‌కు "ప్రేమించడానికి జీవితం నీకు రెండు ఆప్షన్లు ఇస్తుంది.. లవ్ యూ2" అనే క్యాప్షన్ జత చేశారు.


# మిరాయ్ ఆడితే.. ఆదర్శమే!



మిరాయ్.. ఇటు టాలీవుడ్ ఇండస్ట్రీ, అటు ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురు చూస్తున్న సినిమా. ముందు ఇదేదో చిన్న సినిమా అనుకున్నారు కానీ.. రిలీజ్ టైంకి ఓ పెద్ద సినిమా రేంజిలో హైప్ తెచ్చుకుంది. 'హనుమాన్' తర్వాత మళ్లీ సూపర్ హీరో కథతోనే సినిమా చేసిన తేజ సజ్జ.. మరోసారి బాక్సాఫీస్ దగ్గర సెన్సేషన్ క్రియేట్ చేస్తాడనే అంచనాలు ఏర్పడ్డాయి. ఈ నెల 12న ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈ సినిమా కొన్ని విషయాల్లో పరిశ్రమకే ఆదర్శంగా నిలుస్తోంది. ఈ సినిమా కథలో భారీతనం కనిపిస్తోందిజ విజువల్స్, ఎఫెక్ట్స్ అన్నీ కూడా వేరే లెవెల్లో ఉన్నాయి. అయినా సరే.. వీలైనంత తక్కువ బడ్జెట్లో సినిమాను పూర్తి చేశారు. అనవసర ఖర్చును తగ్గించుకుని మేకింగ్ మీదే ఎక్కువ డబ్బులు పెట్టారు. అందుకే వందల కోట్లు పెట్టి తీసే సినిమాల స్థాయిలో దీని ఔట్ పుట్ కనిపిస్తోంది. తీరా చూస్తే ఈ సినిమాకు పెట్టిన ఖర్చు దాదాపు రూ.60 కోట్లేనట. పక్కా ప్రణాళికతో, ఒక విజన్‌తో పని చేయడం వల్లే ఇది సాధ్యమైంది. మరోవైపు సినిమా మీద అంచనాలు బాగానే ఉన్నాయి. ప్రేక్షకుల్లో డిమాండ్ ఉంది. అలాంటపుడు టికెట్ల ధరలను ఓ మోస్తరుగా పెంచుకోవడానికి అవకాశముంది. తెలంగాణలో కష్టం కానీ.. ఏపీలో రేట్లు అడిగితే ఇచ్చేస్తారు. కానీ 'మిరాయ్' మేకర్స్ మాత్రం రేట్ల పెంపు వద్దని నిర్ణయించుకున్నారు. నార్మల్ రేట్లతోనే సినిమాను రిలీజ్ చేయబోతున్నారు. సినిమా బాగుండి, టికెట్ల ధరలు అందుబాటులో ఉంటే జనం ఎంత బాగా థియేటర్లకు వస్తారో మహావతార నరసింహ సినిమా రుజువు చేసింది. 'లిటిల్ హార్ట్స్' సైతం ఇలాగే మ్యాజిక్ చేస్తోంది. ఈ ఎగ్జాంపుల్స్ చూసే 'మిరాయ్' టీం ఉన్న రేట్లతోనే వెళ్లాలని నిర్ణయించుకున్నట్లుంది.

# 'సంబరాల ఏటిగట్టు'

## యాక్షన్ సీక్వెన్స్‌తో కీలక షెడ్యూల్



హీరో సాయి దుర్గ తేజ్ నటిస్తున్న పాన్-ఇండియా మూవీ 'సంబరాల ఏటిగట్టు'. ఈ సినిమా చిత్రీకరణ శరవేగంగా జరుగుతోంది. ప్రస్తుతం కీలక మైన షెడ్యూల్ చేస్తున్నారు. రోహిత్ కెపి దర్శకత్వంలో ప్రైమ్‌షో ఎంటర్‌టైన్ మెంట్ బ్యానర్‌పై కె నిరంజన్ రెడ్డి, చైతన్య రెడ్డి రూ.125 కోట్ల బడ్జెట్‌తో భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఇది సాయి దుర్గ తేజ్ కెరీర్‌లో బిగ్గెస్ట్ ప్రాజెక్ట్ కావడం విశేషం. తాజా షెడ్యూల్‌లో పీటర్ హెయిన్ ఓ అద్భుతమైన యాక్షన్ సీక్వెన్స్‌కి యాక్షన్ కొరియోగ్రఫీ చేయబోతున్నారు. ఈ యాక్షన్ సీక్వెన్స్‌లో పవర్ ఫుల్ విలన్ పాత్ర పోషిస్తున్న బాలీవుడ్ సూపర్‌స్టార్‌తో సాయి దుర్గ తేజ్ తలపడతారు. గ్రేట్ సినిమాటిక్ ఎక్స్ పీరియన్స్ ఇచ్చే వీఎఫ్ఎక్స్ వర్క్ కూడా వేగంగా జరుగుతోంది. ఈ చిత్రాన్ని మొదట దసరా సందర్భంగా విడుదల చేయాలని అనుకున్నారు. అయితే ఇండిస్ట్రీ సమ్మె కారణంగా రిలీజ్ వాయిదా పడింది. త్వరలోనే మేకర్స్ కొత్త రిలీజ్ డేట్‌ని అనౌన్స్ చేస్తారు. 'హనుమాన్' బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత ప్రైమ్‌షో ఎంటర్‌టైన్‌మెంట్ అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తున్న ప్రాజెక్టులలో ఈ సినిమా ఒకటి. తెలుగు, తమిళం, హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో విడుదల కానున్న 'సంబరాల యేటి గట్టు' పాన్-ఇండియా స్థాయిలో గుర్తింపు తెచ్చుకునే యాక్షన్ డ్రామాగా ప్రేక్షకుల ముందుకు రానుంది.

# క్రిష్-4కు లైన్ క్లియర్.. కానీ



బాలీవుడ్ సూపర్ స్టార్లలో ఒకడైన హృతిక్ రోషన్‌ను త్వరలోనే కొత్త అవతారంలో చూడబోతున్నాం. పాతికేళ్ల కెరీర్లో హీరోగానే కనిపించిన అతను.. తొలిసారిగా దర్శకుడి అవతారం ఎత్తబోతున్నాడు. తాను హీరోగా, తన తండ్రి దర్శక నిర్మాతగా వచ్చిన బ్లాక్ బస్టర్ 'క్రిష్' ఫ్రాంఛైజీలో భాగంగా నాలుగో చిత్రాన్ని స్వయంగా హృతికే డైరెక్ట్ చేయబోతున్నాడు. ఈ ఫ్రాంఛైజీలో తొలి మూడు చిత్రాలు కోయీ మిల్‌గయా, క్రిష్, క్రిష్-3 ఒకదాన్ని మించి ఒకటి హిట్టయ్యాయి. వీటిని డైరెక్ట్ చేసిన రాకేష్ రోషన్ చాలా ఏళ్ల కిందటే క్రిష్-4కు స్క్రిప్టు రెడీ చేశాడు. కానీ ఒకవైపు బడ్జెట్ సమస్యలు, మరోవైపు రాకేష్ రోషన్ ఆరోగ్య సమస్యలు ఈ సినిమాకు అడ్డంకిగా మారాయి. క్యాన్సర్ నుంచి కోలుకున్నాక కూడా ఈ సినిమాను పట్టాలెక్కించడానికి చాలా ప్రయత్నించాడు రాకేష్. కానీ ఆయన వల్ల కాలేదు. హృతిక్ మార్కెట్ స్థాయికి మించి ఖర్చు పెట్టాల్సి రావడంతో నిధులు సమకూరలేదు. బడ్జెట్ తగ్గిస్తే సినిమా చెడిపోతుందని రాకేష్ రాజీ పడలేదు. ఈలోపు ఆయనకు వయసు పెరిగి, ఓపిక తగ్గిపోయింది. దీంతో తాను ఆ సినిమాను డైరెక్ట్ చేయకూడదని నిర్ణయించుకున్నాడు. హృతిక్‌కే బాధ్యతలు అప్పగించేశాడు. ఐతే ప్రి ప్రొడక్షన్ ఆలస్యం, ఫైనాన్స్ సమకూర్చుకోవడంలో ఇబ్బందులతో సినిమా ఆలస్యమవుతూ వచ్చింది. కానీ ఇప్పుడు అన్ని అడ్డంకులూ తొలగిపోయినట్లే ఉన్నాయి. క్రిష్-4 బడ్జెట్‌పై పూర్తి అవగాహన తెచ్చుకున్నామని, అన్ని లెక్కలూ వేసుకుని ప్రి ప్రొడక్షన్ పనులూ మొదలుపెట్టామని రాకేష్ రోషన్ వెల్లడించాడు. వచ్చే ఏడాది ఈ సినిమా మొదలవుతుందని.. 2027లో రిలీజ్ ఉంటుందని కూడా రాకేష్ రోషన్ స్పష్టం చేశాడు. ప్రస్తుతం చేతిలో ఉన్న ప్రాజెక్టులన్నీ పూర్తి చేసి.. ఆ తర్వాత 'క్రిష్-4'కు అంకితం కానున్నాడు హృతిక్.

# అజ్మతుల్లా మెరుపులు...

## తొలి మ్యాచ్‌లోనే బోణీ కొట్టిన అఫ్గాన్



ఆసియా కప్‌లో అఫ్గానిస్తాన్ బోణీ కొట్టింది. అబుదాబి వేదికగా మంగళవారం జరిగిన ఓపెనింగ్ మ్యాచ్‌లో హాంకాంగ్‌పై 94 పరుగుల తేడాతో భారీ విజయాన్ని నమోదు చేసింది. టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ చేసిన అఫ్గాన్ నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లు కోల్పోయి 188 రన్స్ చేసింది. హాంకాంగ్ బౌలర్లు ఆరంభంలోనే ఆ జట్టుకు షాకిచ్చారు. 26 పరుగులకే ఆ జట్టు ఓపెనర్ గుర్బాజ్(8), ఇబ్రహీం జద్రాన్(1) వికెట్లు కోల్పోయింది. మరో ఓపెనర్ సాడిఖుల్లా అటల్(73 నాటౌట్)చివరి వరకు జట్టుగా అండగా నిలిచాడు. మొదట నబీ(33)తో కలిసి జట్టును గాడిలో పెట్టాడు. మరో ఎండ్‌లో వికెట్లు పడుతున్నప్పటికీ అతను మాత్రం బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొన్నాడు. ఇక, అజ్మతుల్లా క్రీజులోకి వచ్చిన తర్వాత అఫ్గాన్ స్కోరు బోర్డు పరుగులు పెట్టింది. సిక్సర్లతో మెరుపుల మెరిపించిన అతను కేవలం 20 బంతుల్లోనే హాఫ్ సెంచరీ పూర్తి చేశాడు. ఆసియా కప్‌లో చరిత్రలో ఫాస్టెస్ట్ సెంచరీ చేసిన ప్లేయర్‌గా రికార్డు నెలకొల్పాడు. మొత్తంగా 21 బంతుల్లో 53 స్కోరు చేసి అవుటయ్యాడు. హాంకాంగ్ బౌలర్లు ఇబ్బందిపెట్టినా సెడిఖుల్లా అటల్, అజ్మతుల్లా రాణించడంతో అఫ్గాన్‌కు మంచి స్కోరు దక్కింది. అనంతరం అఫ్గాన్ బౌలర్లు రెచ్చిపోయి హాంకాంగ్ పతనాన్ని శాసించారు. హాంకాంగ్ జట్టులో బాబర్ హయత్(39) మాత్రమే పర్వాలేదనిపించాడు. అతనితోపాటు కెప్టెన్ యాసిమ్(16) డబుల్ డిజిట్ స్కోరు చేయగా.. మిగతా వారిలో ఐదుగురు సింగిల్ డిజిట్‌కే పరిమితయ్యారు. మరో ఇద్దరు డకౌటయ్యారు. దీంతో ఆ జట్టు 94/9 స్కోరుకే పరిమితమై భారీ ఓటమిని చవిచూసింది.

# సూర్య వర్సెస్ సల్మాన్..

## మ్యాచ్‌కు ముందే హీట్ పెంచిన కెప్టెన్లు



భారత్, పాకిస్తాన్ మ్యాచ్‌కు ఉండే క్రేజే వేరు. అంతకుమించి ఈ మ్యాచ్ ఇరు దేశాల అభిమానుల భావోద్వేగానికి సంబంధించింది. మైదానంలో కూడా ఇరు జట్ల ప్లేయర్లు అంతే దూకుడుగానే కనిపిస్తారు. పహల్గాం ఉగ్రదాడి, ఆపరేషన్ సింధూర్ తర్వాత భారత్, పాక్ జట్లు తొలిసారిగా ఆసియా కప్‌లో ఎదురుపడబోతున్నాయి. ఈ నెల 14న జరిగే ఈ హైవోల్టేజ్ మ్యాచ్‌లో ఏం జరుగుతుందోనని అందరిలోనూ ఉత్కంఠ నెలకొంది. మ్యాచ్ మాములుగా ఉండదని ఇరు జట్ల కెప్టెన్లు హింట్ ఇచ్చారు. బుధవారం కెప్టెన్ల ప్రెస్‌కాన్ఫరెన్స్ నిర్వహించారు. సాధారణంగా ఒక్కరికొకరు హగ్, షేక్ హ్యాండ్ ఇస్తూ ఆల్ ది బెస్ట్ చెప్పుకుంటారు. టీమిండియా కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ ఇతర జట్ల సారథులకు ఆల్ ది బెస్ట్ చెప్పాడు. కానీ, పాకిస్తాన్ కెప్టెన్ అఘా సల్మాన్‌కు మాత్రం హగ్ గానీ, షేక్ హ్యాండ్‌గానీ ఇవ్వలేదు. సల్మాన్ కూడా ఆసక్తి చూపించలేదు. అంతటితో వార్ ముగిసిపోలేదు. మైదానంలో దూకుడుగా ఆడతామంటూ మాట్లాడారు. తమ ప్లేయర్లను ఆపబోమంటూ మ్యాచ్‌పై అంచనాలు పెంచేశారు. 'మైదానంలో కచ్చితంగా దూకుడుగా ఉంటాం. దూకుడు లేకుండా ఆడలేం'అని సూర్య తెలిపాడు. పాక్ కెప్టెన్ సల్మాన్ కూడా అలాంటి వ్యాఖ్యలే చేశాడు. మైదానంలో ఉన్నపుడు తాను తన ప్లేయర్ల దూకుడును అడ్డుకోనని చెప్పాడు. పహల్గాం ఉగ్రదాడి తర్వాత జరుగుతున్న మ్యాచ్ కావడంతో ఇరు జట్లపై తీవ్ర ఒత్తిడి ఉండనుంది. కానీ, ఫామ్ పరంగానైనా, ఆటగాళ్ల దృష్ట్యా అయినా పాక్‌పై టీమిండియా తన ఆధిపత్యాన్ని కొనసాగించే అవకాశాలే ఎక్కువగా ఉన్నాయి. ఓడితే మాత్రం తీవ్ర విమర్శలు తప్పవు.

Edited, Published & Owned by **BHUPATHI SANTHOSH.** Printed at PARAHUSHAR PRINTING PUBLICATIONS, H. NO. 1-6-27/2,SRI NAGAR COLONY, MAHABUBABAD, WARANGAL, TELANGANA-506101.Published at Jammikunta, karimnagar,Telangana-505122. EDITOR: BHUPATHI SANTHOSH. Cell: 9247819181 | **RNI No: TGTEL/25/A1882,**Email:Mana vaartha tg. Daily@gmail.com